తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

సంపుటి:02 సంచిక :263 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 06 సోమవారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

# ఈసారి మెట్రో బాదుడు
## 15% చార్జీల పెంపు యోచనలో కర్ణాటక సర్కార్

### నేడో రేపో పాల చార్జీలను పెంచనున్నట్టు ప్రకటన

**బెంగళూరు, :తెలుగు వెలుగు**

ప్రజలపై మరో అదనపు బాదుడుకు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతున్నది. రెండు రోజుల క్రితమే ఆర్టీసీ బస్ చార్జీలు పెంచిన సిద్ధరామయ్య ప్రభుత్వం తాజాగా మెట్రో రైల్ టికెట్ ధరల పెంపునకు రెడీ అవుతున్నది. 10 నుంచి 15 శాతం టిక్కెట్ చార్జీల పెంపు ఉండవచ్చునని భావిస్తున్నారు.

వివరాలు 2లో



## కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు.. రేవంత్ రెడ్డి మాత్రం రాబందుగా
# మిగిలిపోతారు..
## కేటీఆర్ ఎద్దేవా

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే అని విమర్శించారు. ఈ ద్రోహాన్ని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించరని పేర్కొన్నారుహైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..

వివరాలు 2లో





## ప్రియాంక గాంధీ చెంపల మాదిరిగా
# రోడ్లను నున్నగా చేస్తా..
## బీజేపీ నేత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న బీజేపీ అభ్యర్థి రమేష్ బిధురి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. రానున్న ఎన్నికల్లో తాను గెలిస్తే కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చెంపల మాదిరిగా తన అసెంబ్లీ నియోజకవర్గంలోని రోడ్లను నున్నగా చేస్తానని అన్నారు.న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో తర్వలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో

వివరాలు 2లో

## ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌ను డీకోడింగ్ చేస్తే
# మిలియన్ డాలర్లు:
## ఎంకే స్టాలిన్



**తెలుగు వెలుగు ప్రతినిధి**

చెన్నై: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ భారీ బహుమతి ప్రకటించారు. ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌లను డీకోడ్ చేసి సరిగా అర్థం చేసుకునే వారికి ఒక మిలియన్ అమెరికా డాలర్లు (సుమారు రూ. 8.5 కోట్లు) ఇస్తామని అన్నారు. ఆదివారం చెన్నైలో సింధూ నాగరికత శతాబ్ది ఉత్సవాల సదస్సును ఆయన ప్రారంభించారు.

వివరాలు 2లో

## అయ్యప్పలో మొదలుపెట్టిన
# హైడ్రా కూల్చివేతలు ...



● అయ్యప్పలో మొదలుపెట్టిన హైడ్రా కూల్చివేతలు ... ● బిల్డర్ల ఒత్తిడికి తలుగుతుందా హైడ్రా....? ● అనుమతులు లేని భవనాలను కూల్చి వేస్తున్న హైడ్రా అధికారులు ● బెంబలెత్తుతున్న బిల్డరు... ● హైడ్రాను అయ్యప్పకు రమ్మనండి... ప్రభుత్వాన్ని కూల్చేస్తాం బిల్డర్ లా సవాల్...?

**శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

అందరికీ వీకెండ్ బ్రేక్ ఉంటుందేమో కాని తమకు మాత్రం 24/7 ఆన్ డ్యూటీ చేస్తాను అంటోంది హైడ్రా.... ఇప్పటికే అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా... మరోసారి అదే స్పీడును కొనసాగిస్తూ మాదాపూర్ డివిజన్ పరిధిలో గల అయ్యప్ప సొసైటీ లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టింది. బిల్డర్లకు సవాల్ విసురుతు.. వచ్చాం ప్రభుత్వాన్ని కూల్చండి అంటూ కూల్చివేతల శ్రీకారం చుట్టింది...

## లాలూతో కలవడం
# పొరపాటే..
## తెగేసి చెప్పిన బీహార్ సీఎం నితీశ్ కుమార్..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**



ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సారధ్యంలోని మహా కూటమితో కలిసే ప్రసక్తి లేదని బీహార్ సీఎం నితీశ్ కుమార్ స్పష్టం చేశారు.బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్‌కు తమ తలుపులు తెరిచే ఉన్నాయని ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యపై జేడీయూ సీనియర్ నేత నితీశ్ స్పందించారు. మళ్లీ లాలూ ప్రసాద్ యాదవ్‌తో కలిసే ప్రసక్తి లేదన్నారు. మళ్లీ ఆ పొరపాటు చేయబోనని చెప్పారు. గతంలో 2014 ఎన్నికల తర్వాత, 2020 తర్వాత రెండు దఫాలు ఆర్జేడీ సారధ్యంలోని గ్రాండ్ అలయెన్స్‌లో జనతాదళ్ యూ నేత నితీశ్ కుమార్ జత కట్టారు. కానీ కూటమి పక్షాల మధ్య విభేదాలతో ఆయన తిరిగి బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏలో చేరారు.'పవర్ కోసం ఎవరైనా ఏమైనా చేస్తారు. కానీ సూర్యాస్తమయం తర్వాత ఇంటి నుంచి బయటకు రావడానికి భయ పడతారు.

## రెసిడెన్షియల్ పాఠశాలను
# ఆకస్మికంగా తనిఖీ
## డిప్యూటీ సీఎం భట్టి

**యాదాద్రి భువనగిరి :తెలుగు వెలుగు**



విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాద్ నుంచి వరంగల్ వెళుతూ మార్గమధ్యంలో బీబీనగర్‌లోని ఎస్సీ, బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మెనూ, కాస్మోటిక్ ఛార్జీల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా, మానసికంగా బలంగా ఎదుగుతారన్నారు.

## సిద్దిపేట ప్రజలపై
# ఎందుకింత వివక్ష.
## సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**



కాంగ్రెస్ అంటే మాటలు కోటలు.. చేతల్లో కోతలు, ఎగవేతలు అని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పాత పథకాలు బంద్ చేసిండు.. ఆరు గ్యారంటీలు అటకెక్కించాడని ఆరోపించారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో నంగునూర్ మండల యువజన విభాగం నాయకులతో హరీశ్‌రావు ఆదివారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేట అభివృద్ధిపై అక్కసు, కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. సిద్దిపేటలోని వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించారని గుర్తుచేశారు. సిద్దిపేట అభివృద్ధికి కాంగ్రెస్ అడుగడుగునా కాంగ్రెస్ అడ్డుపడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అఓన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువతదే అని స్పష్టం చేశారు. భవిష్యత్తు యువతదే అని హరీశ్‌రావు అన్నారు.

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

# పెట్టుబడులు తెస్తే పేరు బద్నామా?

'ఫార్ములా-ఈ' రేసులో భాగంగా కేటీఆర్‌పై కేసు నమోదైందన్న వార్త నాకు నవ్వు తెప్పించడమే కాదు, ఆశ్చర్యంగానూ అనిపించింది. 'ఫార్ములా-ఈ' రేస్‌కు ముందునుంచి జరుగుతున్న అనేక కార్యక్రమాల్లో అప్పుడు తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీఎస్ రెడ్కో) చైర్మన్ హోదాలో నేను కూడా పాల్గొన్నాను. వారం రోజుల పాటు జరిగిన ఈవెంట్లన్నింటినీ దగ్గరుండి చూశాను. హైదరాబాద్‌ను ఈవీ హబ్‌గా మార్చేందుకు, ఈ రంగంలో పెట్టుబడులు రాబట్టి, తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేసిన చాలా కార్యక్రమాల్లో టీఎస్ రెడ్కో ఆనాడు భాగస్వామిగా ఉన్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పెట్టుబడులు తిరోగమన దిశలో ఉన్నాయి. ఉద్యోగాల కల్పన గణనీయంగా తగ్గింది. ఆదాయం తగ్గడంతో ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేక రేవంత్ సర్కారు ఆపసోపాలు పడుతున్నది. ప్రతి దానికి గత సర్కారు మీద నెపం నెట్టేస్తున్నది. అంతర్జాతీయ వేదికలపై రాష్ట్రం పరువు తీస్తున్నది. రాష్ట్రంపై ప్రేమ ఉన్నవారికీ, కాసులపై ప్రేమ ఉన్నవారికీ మధ్య తేడా ఇదే. ఈవీల వినియోగంపై సెమినార్లు, కొత్త కంపెనీల వాహనాల లాంచింగ్‌లు, ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న కంపెనీలు కొత్తగా తీసుకొచ్చిన ఎలక్ట్రిక్ కార్లను పరిచయం చేయడం.. ఇలా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ-మొబిలిటీ వ్యాలీ ఏర్పాటు చేస్తామని ఈ వేదికల మీదనే పరిశ్రమలశాఖ మంత్రిగా కేటీఆర్ ప్రకటించారు.

ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీలకు మౌలిక వసతులు కల్పిస్తామని, వినియోగదారులకు ట్యాక్స్ మినహాయిస్తామని తెలిపారు. దీంతో అనేక అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడుల పెట్టేందుకు మన రాష్ట్రంవైపు చూశాయి. ఆ వారంలో అమర్ రాజా రూ.9,500 కోట్లతో లిథియం అయాన్ గిగా ఫ్యాక్టరీ, హ్యుందయ్ రూ.1400 కోట్లు, బిలిటీ ఎలక్ట్రిక్ రూ.1100 కోట్లతో త్రీ వీల్ ఎలక్ట్రిక్ వాహన తయారీ కంపెనీ, అలాక్స్ రూ.750 కోట్లు, అటెరో రూ.600 కోట్లతో బ్యాటరీ రీసైక్లింగ్ కంపెనీ, గ్రాఫ్టన్ రూ.150 కోట్లు, అపోలో టైర్స్, బోష్ 3,000 ఉద్యోగాల కల్పన లాంటి చాలా ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ కంపెనీలు, బ్యాటరీ తయారీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. 'ఫార్ములా- ఈ' రేస్ వల్ల రూ.700 కోట్ల వరకు రాష్ట్ర ఖజానాకు లాభం జరిగిందని అనేక అంతర్జాతీయ కంపెనీలు వెల్లడించాయి. ఇందులో ఆసక్తికరమైన విషయం ఏమంటే%ా% రేస్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.35 కోట్లు మాత్రమే.

హైదరాబాద్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలని కేటీఆర్ నిర్ణయించుకున్నారు. అందుకే సిటీ నడిబొడ్డున, సెక్రటేరియట్ పక్కన ఎన్టీఆర్ గార్డెన్స్ చుట్టూ ఉన్న రోడ్డునే ట్రాక్‌గా నిర్మించారు. హైదరాబాద్ అందాలను ప్రపంచదేశాలు లైవ్‌లో చూసి నివ్వెరపోయాయి. ఆ రోజు రేస్‌కు నేను కూడా హాజరయ్యాను. కొన్ని వందల మంది విదేశీయులు, దేశ నలుమూలల నుంచి ప్రముఖులు రేస్ చూడటం కోసమే వచ్చారు. సిటీని చూసి ముగ్ధులయ్యారు. అంత గొప్ప ఈవెంట్ నిర్వహించిన కేటీఆర్‌పై కేసు పెట్టడమంటే ఎంత పిచ్చితనం!

కేసీఆర్, కేటీఆర్.. తెలంగాణకు పెట్టుబడులు మోసుకొచ్చారు. తెలంగాణ బాగుకోసం పనిచేశారు. మౌలిక వసతులు కల్పించారు. నరకానికి నకళ్లుగా ఉన్న హైదరాబాద్ రోడ్లను అద్దంలా మార్చారు. ట్రాఫిక్ నరకం నుంచి ప్రజలను తప్పించేందుకు ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించారు. ప్రము సినీ నటులు రజినీకాంత్, లయ లాంటి వాళ్లు 'తాము ఇండియాలో ఉన్నామా? అమెరికాలో ఉన్నామా?' అని ఆశ్చర్యపోయారు. ఈ స్థాయిలో వసతుల కల్పన జరిగింది కాబట్టే ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌కు క్యూ కట్టాయి. అందుకే ఐటీ ఎగుమతుల్లో దేశంలోనే హైదరాబాద్ అగ్రస్థానానికి దూసుకువెళ్లింది. 2014లో రూ.57,258 కోట్లున్న ఐటీ ఎగుమతుల విలువ 2023-24కు వచ్చేసరికి రూ. 2,70,000 కోట్లకు దూసుకువెళ్లింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఐటీ రంగంలో ఉపాధి కల్పన కూడా గణనీయంగా పెరిగింది. 2014 వరకు రాష్ట్రంలో 3,23,396 ఉన్న ఐటీ ఉద్యోగుల సంఖ్య 2023-24 వరకు 9.5 లక్షలకు పెరిగింది. ఇందులో ఒక్క 2023లోనే 1,30,000 మంది కొత్తగా ఐటీ సెక్టార్‌లో ఉద్యోగాలు పొందారు. ప్రస్తుతం ఐటీ ఎగుమతుల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉన్నది.

అనుమతులు సరళతరం చేయడం ఐటీ రంగంలో పెట్టుబడులకు ఊతమిచ్చింది. అమెజాన్, గూగుల్ సంస్థలు తమ రెండో ప్రధాన కార్యాలయాలను హైదరాబాద్‌లో నెలకొల్పాయి. మైక్రోసాఫ్ట్, యాపిల్ వంటి సంస్థలు తమ శాశ్వత కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాయి. అమెజాన్ వెబ్ సర్వీసెస్ రూ.36,600 కోట్ల పెట్టుబడులకు సిద్ధమైంది. దాదాపు 7.3 ఎకరాల్లో గూగుల్ అతిపెద్ద క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నది. ఫాక్స్‌కాన్ కూడా అతిపెద్ద క్యాంపస్‌ను నిర్మించింది. టీ హబ్, టీ వర్క్స్‌తో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఓ వేదిక ఏర్పాటైంది. ఫలితంగా టీ హబ్ ఇప్పుడు ఆవిష్కరణలకు ప్రధాన వేదికైంది. ఉప గ్రహాలను తయారుచేసే స్థాయికి ఎదిగింది.

## లాలూతో కలవడం పొరపాటే..

మొదటి పేజీ తరువాయి

వారితో పలుసార్లు కలిసి పొరపాటు చేశాను'అని నితీశ్ కుమార్ ఆదివారం మీడియాతో చెప్పారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ తమ సీఎం అభ్యర్థి అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించిన తర్వాత లాలూ ప్రసాద్ యాదవ్.. నితీశ్ కుమార్‌కు మహా కూటమి తలుపులు తెరిచే ఉన్నాయని వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. గత ఏప్రిల్-జూన్ నెలల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి బీజేపీ కొద్ది దూరంలో నిలిచింది. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నితీశ్ కుమార్ సారధ్యంలోని జేడీయూ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు సారధ్యంలోని టీడీపీ మద్దతు కీలకంగా మారింది.

## ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌ను డీకోడింగ్ చేస్తే మిలియన్ డాలర్లు:

మొదటి పేజీ తరువాయి

చెన్నై: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ భారీ బహుమతి ప్రకటించారు. ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌లను డీకోడ్ చేసి సరిగా అర్థం చేసుకునే వారికి ఒక మిలియన్ అమెరికా డాలర్లు (సుమారు రూ. 8.5 కోట్లు) ఇస్తామని అన్నారు. ఆదివారం చెన్నైలో సింధూ నాగరికత శతాబ్ది ఉత్సవాల సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. ఒకప్పుడు ఎంతో ఉన్నతంగా విలసిల్లిన సింధూ నాగరికత లిపిని మనం ఇప్పటికీ స్పష్టంగా అర్థం చేసుకోలేకపోతున్నామని అన్నారు. ఈ చిక్కుముడిని పరిష్కరించడానికి చరిత్రకారులు, పండితులు, పరిశోధకులు నేటికీ కృషి చేస్తూనే ఉన్నారని తెలిపారు. ఈ ప్రయత్నాలను ప్రోత్సహించడానికి, ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌ను డీకోడ్ చేసి ఈ చిక్కుముడిని పరిష్కరించే వ్యక్తులు లేదా సంస్థలకు మిలియన్ అమెరికా డాలర్ల నగదును బహుమతిగా ఇస్తామని ప్రకటించారు.కాగా, సింధూ నాగరికత, తమిళనాడు మధ్య చాలా సంబంధాలున్నాయని సీఎం స్టాలిన్ తెలిపారు. సింధూ లోయలోని కళాఖండాలు, తమిళనాడులోని ప్రదేశాలు, కళల మధ్య పోలికలు ఉన్నాయని చెప్పారు. అద్భుతమైన ఈ సారూప్యతలను వెల్లడించే పరిశోధన ఫలితాలను కూడా ఆయన ఉదాహరించారు.మరోవైపు అత్యంత పురాతన పట్టణ సమాజాలలో సింధూ లోయ నాగరికత ఒకటి. అధునాతన పట్టణ ప్రణాళిక, కళలు, లిపికి ఇది ప్రసిద్ధి చెందింది. అయితే ఇండస్ వ్యాలీ లిపి నేటికీ పూర్తిగా అర్థం కాకుండా ఉంది. అలాగే ఈ అధునాతన నాగరికత క్షీణితకు సంబంధించిన రహస్యం కూడా చరిత్రకారులు, పరిశోధకులకు అంతుపట్టలేదు.

## సిద్దిపేట ప్రజలపై ఎందుకింత వివక్ష.

మొదటి పేజీ తరువాయి

రాజకీయాల్లో యువత కీలక భూమిక పోషిస్తారని అన్నారు.సిద్దిపేట అంటే గౌరవం వచ్చేలా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపామని హరీశ్‌రావు తెలిపారు. రాజకీయ ప్రయోజనాలు వదిలి ప్రజా ప్రయోజనాలపై కాంగ్రెస్ నాయకులు దృష్టి పెట్టాలని సూచించారు. సిద్దిపేటలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. సిద్దిపేటకు కొత్తవి తెచ్చింది లేదని.. పైగా ఆపేశారని అన్నారు. సిద్దిపేట ప్రజలపై ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. దీనిపై సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపరని నిలదీశారు. సిద్దిపేటలో పనులు జరిగే వరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. పనులు జరిగే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.

## ప్రియాంక గాంధీ చెంపల మాదిరిగా రోడ్లను నున్నగా చేస్తా..

మొదటి పేజీ తరువాయి

పోటీ చేయనున్న బీజేపీ అభ్యర్థి రమేష్ బిధురి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. రానున్న ఎన్నికల్లో తాను గెలిస్తే కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చెంపల మాదిరిగా తన అసెంబ్లీ నియోజకవర్గంలోని రోడ్లను నున్నగా చేస్తానని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. ఢిల్లీ సీఎం అతిషిపై కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న రమేష్ బిధురి ఆదివారం ఒక కార్యక్రమంలో మాట్లాడారు. 'బీహార్ రోడ్లను హేమమాలిని చెంపల వలె నున్నగా చేస్తానని లాలూ యాదవ్ ఒకసారి ప్రస్తావించారు. కానీ ఆ వాగ్దానాన్ని నెరవేర్చడంలో ఆయన విఫలమయ్యారు. అయితే ఓఖ్లా, సంగమ్ విహార్‌లోని రోడ్లను మేం అభివృద్ధి చేశాం. అదే మాదిరిగా కల్కాజీలోని ప్రతి రహదారి ప్రియాంక గాంధీ చెంపల మాదిరిగా నున్నగా ఉండేలా చూస్తాం' అని అన్నారు.కాగా, బీజేపీ అభ్యర్థి రమేష్ బిధురి వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. ఆ పార్టీ నాయకురాలు సుప్రియా శ్రీనాట్ ఘాటుగా విమర్శించారు. ఆయన వ్యాఖ్యలు సిగ్గుచేటని అన్నారు. బీజేపీ మహిళా వ్యతిరేక ఆలోచనకు ఇది నిదర్శమని ఆరోపించారు. 'ప్రియాంక గాంధీ గురించి రమేష్ బిధూరి చేసిన ప్రకటన సిగ్గుచేటు మాత్రమే కాదు, మహిళల పట్ల ఆయన అసహ్యకరమైన మనస్తత్వాన్ని కూడా చూపుతున్నది. తోటి ఎంపీపై పరుష పదజాలం వాడి ఎలాంటి శిక్ష అనుభవించని వ్యక్తి నుంచి ఇంకేం ఆశించాలి? బీజేపీ అసలు ముఖం ఇదే' అని ఎక్స్‌లో విమర్శించారు.

## కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు.. రేవంత్ రెడ్డి మాత్రం రాబందుగా మిగిలిపోతారు..

మొదటి పేజీ తరువాయి

నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు.డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు.రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు.ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న.. ఇదే కాంగ్రెస్ తీరు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ నుంచి రాహుల్ దాకా రైతులకు చెప్పిందేంటి? చేసిందేంటి అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా అని నిలదీశారు. దీనికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో రేరవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలని అన్నారు. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. మ్యానిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనందుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు లెంపలేసుకోవాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలన్నారు.

## ఈసారి మెట్రో బాదుడు

మొదటి పేజీ తరువాయి

శక్తి పథకం పేరుతో మహిళా ప్రయాణికులకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం భారాన్ని తగ్గించుకోవడానికి బస్సు చార్జీలను 15 శాతం పెంచుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సర్కారు గురువారం నిర్ణయం తీసుకుంది.2023లో గెలుపే లక్ష్యంగా ఎడాపెడా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తర్వాత వివిధ సేవల చార్జీలను కూడా ఎడాపెడా పెంచుతూ తమపై బారం మోపుతున్నదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికే పెట్రోల్, కొత్త వాహనాలపై అదనపు సర్ చార్జీలను పౌరుల నుంచి వసూలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలు పెంచింది. త్వరలో పాల ధరలను కూడా పెంచుతామని ప్రకటించింది. ప్రభుత్వం నియమించిన ముగ్గురు సభ్యుల కమిటీ బెంగళూరులోని నమ్మ మెట్రో చార్జీల పెంపునకు సిఫార్సు చేసింది. 10-15 శాతం మేర మెట్రో చార్జీలను పెంచే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

**గోశాల ప్రాజెక్టుకు మంగళం!**

రాష్ట్రంలో గోవులను కాపాడే లక్ష్యంతో తాము ప్రారంభించిన గోశాల ప్రాజెక్టును రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని ప్రతిపక్ష బీజేపీ శనివారం ఆరోపించింది. గతంలో బీజేపీ ప్రభుత్వ పాలనలో ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 35 గోశాలలను మంజూరు చేశారు. ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేస్తోందని బీజేపీ ఆరోపించింది. గోవులను కాపాడటమంటే ఈ దేశ సంస్కృతిని కాపాడటమేనని ఎక్స్ వేదికగా బీజేపీ పేర్కొంది

## అయ్యప్ప సొసైటీలోఅక్రమ నిర్మాణాలపై హైడ్రా హుక్కు పాదం....

మొదటి పేజీ తరువాయి

మాదాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న అయ్యప్ప సొసైటీ లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలను హైడ్రా అధికారులు కూల్చివేతలు ఆదివారం మొదలుపెట్టింది.. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన 5 అంతస్తుల బిల్డింగ్ ను కూల్చేశారు. హైడ్రా అధికారులు అయ్యప్ప సొసైటీ వద్దకు పోలీసుల బందోబస్తు ల మధ్య అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని కూల్చివేతలు ప్రారంభించారు. కూల్చివేస్తున్న భవనం రోడ్డు పక్కనే ఉండటంతో పవర్ సప్లై నిలిపివేసి ఇలాంటి ఘటనలు జరగకుండా కూల్చివేశారు. భవనాన్ని కూలుస్తున్న సమయంలో ట్రాఫిక్ ను పూర్తిగా నిలిపివేయడంతో వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రూల్స్ పట్టించుకోకుండా ఉన్న ఏ నిర్మాణాన్నైనా కూల్చేస్తామని హైడ్రా అధికారులు ముందు నుంచీ చెబుతూనే వస్తున్నారు. అయినా కూడా కొంతమంది వాటిని పెడ చెవిన పెడుతున్నారు. ఇప్పుడు అయ్యప్ప సొసైటీలో నిర్మించిన భవం కూడా రూల్స్ను అతిక్రమించి కట్టినదే. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్, గ్రౌండ్ తో పాటూ 5 అంతస్తు భవనాన్ని నిర్మిస్తున్నారని అక్కడ స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల మేరకు ఆ భవనాలను పరిశీలించిన అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు.

**అయ్యప్ప సొసైటీలో హైడ్రా అడుగుపడితే ప్రభుత్వాన్ని కూల్చి వేస్తాం..బిల్డర్లు...**

గతంలో కొంతమంది అయ్యప్ప సొసైటీలోకి హైడ్రా అడుగుపెడితే అధికారుల సంగతేందో చూస్తామని ప్రభుత్వాన్ని కూడా వెనకడుగు వెయ్యమని సవాల్ విసిరారు. కానీ హైడ్రా వాళ్ళ సవాల్ ని స్వీకరిస్తూ ఆదివారం రోజు అయ్యప్ప సొసైటీలో కూల్చివేతల శ్రీకారం చుట్టింది. అయితే బిల్డర్ల ఒత్తిడికి హైడ్రా వెనకడుగు వేస్తుందా లేక హైడ్రా ఇదే దుకుడిని ప్రదర్శిస్తుందా తూ..తూ..మంత్రంగా వ్యవహరిస్తుంద అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. అంతే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చల విడిగా 5 నుండి 9 అంతస్తుల భవనాలు నిర్మాణంలో ఉన్నాయి వాటి సంగతి ఏంటని అక్కడి ప్రజలు హైడ్రా ను ప్రశ్నిస్తున్నారు.

## ఢిల్లీని కప్పేసిన పొగమంచు..

### 51 రైళ్లూ.. 100 విమానాలు ఆలస్యం..!

తెలుగు వెలుగు ప్రతినిధి



దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కప్పేస్తోంది. దృశ్య గోచరత తగ్గిపోవడంతో 51 రైళ్లు, 100కి పైగా విమాన సర్వీసులు రీషెడ్యూల్ చేశారు. పాలెం విమానాశ్రయంలో ఆదివారం ఉదయం నాలుగు గంటల నుంచి 7.30 గంటల వరకూ దృశ్య గోచరత జీరోకు వచ్చేసిందని, చలిగాలులు గంటకు 8-13 కి.మీ వేగంతో వీస్తున్నాయని వాతావరణశాఖ అధికారి ఒకరు చెప్పారు. శనివారం తొమ్మిది గంటల జీరో దృశ్య గోచరత నుంచి ఆదివారం 3.5గంటల జీరో దృశ్య గోచరతకు దిగి వచ్చిందని ఆ అధికారి తెలిపారు. ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 18.6డిగ్రీల సెల్సియస్ కాగా, కనిష్ట ఉష్ణోగ్రత 9.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని, ఇది సాధారణ స్థాయి కంటే తక్కువ అని భారత వాతావరణ విభాగం తెలిపింది.ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల ఢిల్లీ, అమృత్‌సర్, చండీగఢ్, కోల్‌కతా, లక్నో నగరాల మధ్య తిరిగే విమాన సర్వీసులపై ప్రభావం పడింది. దేశంలోనే అత్యధిక విమాన సర్వీసులు నడుపుతున్న ఇండిగో ఆదివారం తెల్లవారుజామున 12.59 గంటలకు 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెడుతూ విమానసర్వీసుల ఆలస్యం వల్ల తలెత్తిన ఇబ్బందుల పట్ల విచారం వ్యక్తంచేసింది. తమ వెబ్‌సైట్ లేదా యాప్‌ను సందర్శించి ప్రత్యామ్నాయ విమాన సర్వీసుల గురించి తెలుసుకోవాలని కోరింది. రోజూ ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం సుమారు 1300 విమాన సర్వీసులు నడుపుతోంది.

## రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

మొదటి పేజీ తరువాయి

ఎదిగే సమయంలో కావాల్సిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పనిచేసి టీచర్లు బోధించే పాటాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని వివరించారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.

## కొత్త ఏడాదిలో తొలిసారి తగ్గిన బంగారం ధర..

### ఇంకా తగ్గుతుందా? నేటి రేట్లు ఇవే!

తెలుగు వెలుగు ప్రతినిధి



ఈ 2025 కొత్త సంవత్సరం ప్రారంభం నుంచి బంగారం ధరలు వరుసగా పెరుగుతూ బెంబేలెత్తించాయి. రోజు రోజుకూ భారీగా పెరుగుతూ దూసుకెళ్తుండడంతో కొనుగోలుదారులు ఆందోళనచెందారు. అయితే, వారందరికీ అదిరే శుభవార్త. ఈ కొత్త సంవత్సరం 2025లో మొదటి సారి బంగారం, వెండి ధరలు తగ్గాయి. దీంతో ఈ పండగల సీజన్‌లో కొనుగోలుదారులకు ఉపశమనం లభించినట్లయింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు స్థిరంగా కొనసాగుతండడం, దేశీయంగా గిరాకీ తగ్గిన క్రమంలో ధరలు తగ్గినట్లు బులియన్ మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ మార్కెట్లో జనవరి 5వ తేదీ ఆదివారం రోజు ఉదయం 7 గంటల సమయంలో బంగారం రేట్లు ఏ విధంగా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు..**

గ్లోబల్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు క్రితం రోజుతో పోలిస్తే ఇవాళ స్థిరంగానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2638 డాలర్ల వద్ద ట్రేడింగ్ అవుతోంది. అలాగే స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 29.64 డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. మరోవైపు మన భారత దేశ కరెన్సీ రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే గ్లోబల్ మార్కెట్లో రూ. 85.800 కనిష్ఠ స్థాయిలో అమ్ముడవుతోంది.

**హైదరాబాద్‌లో తగ్గిన బంగారం ధర..**

ఈ 2025లో తొలి నాలుగు రోజులు భారీగా పెరిగిన బంగారం ధరలు ఇవాళ ఎట్టకేలకు దిగివచ్చాయి. జనవరి 5వ తేదీన హైదరాబాద్ మార్కెట్లో 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములపై రూ.450 మేర తగ్గింది. దీంతో తులం రేటు రూ. 72 వేల 150 వద్దకు దిగివచ్చింది. ఇక 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు తులంపై రూ. 490 మేర తగ్గడంతో 10 గ్రాముల ధర రూ. 78 వేల 710 వద్దకు తగ్గింది.

# మానికొండ స్ఫూర్తితో
# జర్నలిస్టులు మళ్లీ ఉద్యమించాలి!

భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ సభలో వక్తలు

. తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్

ప్రస్తుత సంక్షోభ సమయంలో జర్నలిస్టులు మరోసారి పాత్రికేయ ఉద్యమ పితామహుడు మానికొండ చలపతి రావు చూపిన దారిలో ఐక్యంగా తమ గళాన్ని వినిపించాల్సిన ఆవశ్యకత ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సీనియర్ జర్నలిస్టు ఆకుల అమరయ్య రాసిన భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ సభ ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. నేషనల్ ఎలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఏ.జే), హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సభకు ఎన్ఏజే సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో సీనియర్ జర్నలిస్టు, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్. వినయ్ కుమార్, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, ఎమెస్కో ప్రచురణాలయం సంపాదకులు జి.వల్లీశ్వర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల్ నాయుడు, సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, నందిరాజు రాధాకృష్ణ, ఆకాశదర్శన్ ప్రోగ్రామ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకుడు వలేటి గోపిచంద్, ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఎం.సాగర్ కుమార్, పీకాక్ క్లాసిక్స్ సంపాదకుడు ఏ.గాంధీ, సీనియర్ జర్నలిస్టు తాడి ప్రకాశ్, మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ ట్రస్టీ పి.రామమోహన్ నాయుడు తదితరులు ప్రసంగించారు.

**ఎంసీ చరిత్ర నేటి తరానికి ఆదర్శనం..**

మానికొండ చలపతిరావు ఎలియాస్ ఎంసీ జీవితం నేటి జర్నలిస్టు తరం ఆదర్శంగా తీసుకోవాలని, ప్రస్తుత సంక్షోభ సమయంలో ఎంసీపై పుస్తకాన్ని తీసుకురావడం ముదావహం అని జి.వల్లీశ్వర్ అన్నారు. ఎంసీ లాంటి వాళ్లు ఉద్యమించడం వల్లే నేడు ఈ మాత్రమైనా జర్నలిస్టులకు వేతనాలు, భద్రత ఉందన్నారు. జర్నలిస్టులకు వేతన బోర్డు రావడం వెనుక మానికొండ చలపతిరావు కృషి అపారమని, తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో, ఆయన కుమార్తె ఇందిరా గాంధీతో ఉన్న పరిచయాన్ని తన సొంతానికి కాకుండా యావత్ జర్నలిస్టుల శ్రేయస్సు కోసం వినియోగించిన మహనీయుడు ఎంసీ అని కొనియాడారు. ఈ పుస్తకాన్ని ప్రచురించిన మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు.

**పత్రికా స్వేచ్ఛంటే యజమానుల స్వేచ్ఛ కాదన్న ఎంసీ...**

సంపాదకులు చెప్పిందే వేదంగా నడిచిన కాలంలో మానికొండ చలపతిరావు 30 ఏళ్లపాటు జవహర్ లాల్ నెహ్రూ పెట్టిన నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారని వినయ్ కుమార్ చెప్పారు. నైతిక విలువలు, వృత్తిపట్ల అంకిత భావం, పాఠకులకు సులువుగా అర్థమయ్యే రీతిలో రాయడం వంటి లక్షణాలను నేటి జర్నలిస్టులు నేర్చుకోవాలని సలహా ఇచ్చారు. జేబులో రాజీనామా లేఖను పెట్టుకుని ఎంసీ... నెహ్రూతో మాట్లాడేవారని, పత్రికా స్వేచ్ఛంటే యజమానుల స్వేచ్ఛ కాదని, వార్తలు స్వేచ్ఛగా రాసేందుకు జర్నలిస్టులకు ఉండాల్సిన స్వేచ్ఛ అని మానికొండ వాదించేవారని చెప్పారు. నేటి పత్రికా యాజమాన్యాలు ప్రభుత్వాలకు పూర్తిగా సరెండర్ అయి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి జర్నలిస్టులు మరోసారి ఉద్యమించి తమకున్న హక్కుల్ని కాపాడుకోవాలన్నారు.

మరో సినియర్ జర్నలిస్టు నందిరాజు రాధాకృష్ణ మాట్లాడుతూ అన్ని యూనియన్లు ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని, అందుకు ఎంసీని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వి.గోపీచంద్ మాట్లాడుతూ..ఎంసీ అంటే ఎవరో గుప్పెడు మందికి కూడా తెలియని స్థితిలో నేటి జర్నలిస్టులు ఉన్నారని, భావి తరాలకు మానికొండ చలపతిరావు చేసిన సేవలు తెలియాలంటే ఆయన పేరిట ప్రతి ఏటా ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎంసీ పుస్తకాన్ని ప్రచురించడం వెనుకున్న ఉద్దేశాన్ని మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ నిర్వాహకుడు పి.రామమోహన్ వివరించారు.

లబ్ధప్రతిష్టులైన ఎంసీ లాంటి జర్నలిస్టుల పేరిట ఎటువంటి కార్యక్రమం నిర్వహించినా సహకరించేందుకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎల్లవేళలా సహకరిస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్.వేణుగోపాల్ వివరించారు. సభా హక్కుల పేరిట పత్రికా స్వేచ్ఛను హరించేందుకు వీలు లేదని గళమెత్తిన వాడు ఎంసీ అని టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఎం.సాగర్ కుమార్ అన్నారు. పాశం యాదగిరి మాట్లాడుతూ ఎంసీని కొలవడానికి లేదా తూయడానికి ఎవరి వద్దా తూనిక రాళ్లు లేవని, నెహ్రూను మించిన వాడు ఎంసీ అని కొనియాడారు. పుస్తక రచయిత అమరయ్య మాట్లాడుతూ ఈ దేశంలో పద్మభూషణ్ లాంటి అవార్డును తిరస్కరించిన ఏకైక జర్నలిస్టు మానికొండ చలపతి రావు అని అన్నారు. విపరీతంగా పుస్తకాలు చదివిన ప్రపంచ ప్రముఖులు ఇద్దరే ఇద్దరని, వారిలో బ్రిటన్ మాజీ ప్రధాని విన్ స్టన్ చర్చిల్ ఒకరు కాగా రెండో వ్యక్తి మన తెలుగువాడు, జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావేనని వివరించారు. ఈ పుస్తకాన్ని తీసుకురావడంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు సభకు స్వాగతం పలికారు. ఎన్ఏజే సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య సభకు వందన సమర్పణ చేశారు.






## సగరుల సంక్షేమానికి నిరంతర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తా...

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

సగరుల సంక్షేమానికి నిరంతర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ సగర సంఘం వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సగర సంఘంవారు ఎల్లపుడూ తనకు అండగా ఉంటూ వస్తున్నారని సగరులకు ఎవరికి ఎలాంటి ఆపదవచ్చిన అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దిండు లోకేష్ సాగర్, సగర సంగం నాయకులు జానకిరామ్,ఆవుల రవి, గిరి సాగర్, రాజు సాగర్, అర్జున్, నాగరాజు,సురేందర్,గుంటి కృష్ణ,వెంకట లక్ష్మీ, జయమ్మ, పూజ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## దౌల్తాబాద్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర జనవరి 5:

హత్నూర మండలం దౌల్తాబాద్ జడ్.పి.హెచ్.ఎస్, పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఓ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు మేమెంటో, శాలువలతో సన్మానించారు, అనంతరం ఉపాధ్యాయులకు చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత 2008. 2009 బ్యాచుకు చెందిన పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులు సమావేశమై, ఆత్మీయ సమ్మేళనంలో ఫ్రెండ్స్ ఒకరిని ఒకరు పలకరించుకొని వాళ్ళ జ్ఞాపకాలు నెమరు ఇన్ని రోజుల తర్వాత ఒక్క దగ్గర కలవడం వల్ల ఆనంద వ్యక్తం చేశారు .అనంతరం, ఉపాధ్యాయులతో తమ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు, ఈ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో, పాల్గొన్న ఉపాధ్యాయులు, వెంకట కృష్ణయ్య, రఘునాథన్ రెడ్డి, దయానంద రెడ్డి, అనంత కృష్ణారెడ్డి, పి ఈ టి, రమేష్, ఉపాధ్యాయురాలు లీలావతి , అంజయ్య, అనసూయ,లు పాల్గొనడం ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మమ్మల్ని పిలవడం చాలా ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు .ఉపాధ్యాయులు విద్యార్థులు ఎవరెవరు ఏం చేస్తున్నారని తెలుసుకొని అందరూ బాగుండాలని వారు తెలిపారు.



## భూమిలేని నిరుపేదలకు రూ. 12వేల ఆర్థిక చేయుత

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి జనవరి 5 తెలుగు వెలుగు న్యూస్



అన్నదాతల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతులకు అన్ని విధాలుగా లబ్ధి చేకురుస్తున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతు భరోసాను రూ 12 వేలకు పెంచిందన్నారు.గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు రైతు బంధు ఇచ్చిందని అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ఎలాంటి షరతుల్లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ప్రతీ ఎకరానికి రైతు భరోసా చెల్లింపు జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్ల రప్పలు, రోడ్ల రహదారులకు, రియల్? ఎస్టేట్? వెంచర్లకు రైతు భరోసా నిలిపివేయడంతో నిజమైన రైతన్నలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ నెల 20వ తేదీలో గా ఈ అనర్హులను గుర్తించి తొలగించే ప్రక్రియను ప్రత్యేక అధికారుల బృందం చేపడుతుందని ఆయన అన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ రిపబ్లిక్ డే ఉత్సవాల ను పురస్కరించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేయున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారులకు అందించిన

పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 05

నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధిలోని ధమరచెరువు గ్రామానికి చెందిన యం.సాయిలు గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా 32.000 వేయిల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కును అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు రాధాకిషన్ సెట్, పండుగ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు



## ఎంఐఎం శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీను కలిసిన

ఖేడ్ మోహీద్ పటేల్ .

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 05

ఎంఐఎం పార్టీ శాసనసభా పక్ష నేత ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని హైదరాబాద్ దారుస్సలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మోహీద్ పటేల్ నారాయణఖేడ్ ప్రజా సమస్యలపై మరియు నారాయణఖేడ్ తాజా రాజకీయ పరిస్థితులపై అక్బరుద్దీన్ ఒవైసీతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజేద్, మజ్హర్, జబర్, ముజీబ్ తదితరులు కూడా పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కె.టి.ఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి జనవరి 5 తెలుగు వెలుగు న్యూస్

భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యాలయం హైదరబాద్ నందు మాజీ మంత్రి వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రములో ప్రధాన ప్రతిపక్షనేత కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న అరాచక అవినీతి,నిర్బంధ పాలనను ఎప్పటికప్పుడు నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాడుతూ అదే సమయములో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు నూతన ఉత్తేజాన్ని ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తూ పార్టీని కొత్త పుంతలు తొకిస్తున్న కె.టి.ఆర్ నాయకత్వం స్ఫూర్తిదాయకం అని అన్నారు.

రాబోవు కాలంలో కె.టి.ఆర్ నాయకత్వములో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ కె.టి.ఆర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆత్మ రక్షణకు క్రమశిక్షణకు కరాటే దోహదం..

నీలం మధు ముదిరాజ్..

తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 05

సక్సెస్ శోటోకాన్ కరాటే 8 వ రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో నీలం..స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8 వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని వారు సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను నీలం అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,మోకిలా వెంకటేష్, రాజు గౌడ్,బాలు,సతీష్,






# బెట్టింగ్ యాప్స్ నిషేదించాలి

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు

**కూసుమంచి తెలుగు వెలుగు**

కూసుమంచి మండలం తురకగూడెం గ్రామ సి. పి. యం శాఖ సభ్యులు బుర్ర రామారావు తల్లి గారు బుర్రా రాములమ్మ గారి దశ దిన కార్యక్రమం లో కూసుమంచి మండల కార్యదర్శి తొట కూరి రాజాశేఖర్, డివిజన్ నాయకులు శీలం గురుమూర్తి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మూడు గన్యానాయక్, ఆధ్యర్యం. వెంకటేశ్వరరావు గ్రామ కార్యదర్శి కన్నేబోయిన. వీరబాబు, నాయకులు పుసూలూరి. ఉపేందర్ రావు కూసుమంచి శాఖ రమేష్ తదితరులు పాల్గొన్ని రాములమ్మ గారి చిత్ర పటానికి పూలు వేసి నివాళి అర్పించారు



## పిక్సెల్ ఐ హాస్పిటల్ వారి ఉచిత కంటి పరీక్షలు క్యాంపు ప్రారంభించిన డిప్యూటీ మేయర్

**నిజాంపేట్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) జనవరి 5**

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పిక్సెల్ ఐ హాస్పిటల్ %ఁ% 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 191 ఎన్టీఆర్ నగర్ గ్రౌండ్ దగ్గర ఉచిత కంటి పరీక్షలు సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , కార్పొరేటర్ బాలాజీ నాయక్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు . ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు. అలాగే ఉచిత కంటి పరీక్షలు క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న పిక్సెల్ ఐ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి,ఉపేందర్,రాజేష్, పూర్ణ, ప్రేమ్, మధు, మల్లారెడ్డి, నర్సింహా, బేతపూడి రాజు,మోహన్, రామ్ పర్వేష్, ప్రదీప్,నాయక్, పిక్సెల్ ఐ హాస్పిటల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి సారే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్ పల్లి లోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస సందర్భంగా మార్గాళి ఉత్సవాలలో భాగంగా గోదాదేవి అమ్మవారికి భక్తులు సమర్పించిన సారే కార్యక్రమంలో కుకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణ రావు సతీమణి లక్ష్మి బాయ్ తో కలిసి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రాంతానికి చెందిన మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గోదాదేవి అలంకరణలో అలరించిన ఎమ్మెల్యే కృష్ణారావు మనుమరాలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి లోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయంలో గోదాదేవి సారే ఉత్సవ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రాంతానికి చెందిన మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మనవరాలు అయిన ఐరా మరియు అధిర గోదాదేవి అమ్మవారి అలంకరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



## విద్యార్థి యువకుల జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ యాప్స్ ను నిషేదించాలి

### సోషల్ మీడియాలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలి.

**తెలుగు వెలుగు ఖమ్మం**

ఎన్ వి రాకేష్ పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్.విద్యార్థి యువకుల జీవితాలను సర్వనాశనం చేస్తున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను నిషేధించి, సోషల్ మీడియాలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వీ రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్.ఆదివారం స్థానిక సింగరేణి మండల కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి యువకులు ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ లో పది రూపాయల నుండి ప్రారంభమై లక్షల రూపాయలు బెట్టింగులు పెట్టి పోగొట్టుకొని అప్పుల పాలై వందలాది మంది యువకులు జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని వారన్నారు. బెట్టింగ్స్ యాప్స్ వల్ల వేలాది మంది కుటుంబాలు అప్పుల పాలై నాశనమై రోడ్ల మీద పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బెట్టింగ్ యాప్స్ వైపు యువకులను ఆకర్షించేందుకు కొంతమంది సోషల్ మీడియా వేదికగా ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్లో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ యువకులను ఆకర్షిస్తున్నారు. ఆకర్షణకు గురైన యువకులు బెట్టింగ్ యాప్స్ లో ముందు తక్కువ అమౌంట్ పెట్టి గెలుచుకొని తర్వాత పెద్ద మొత్తంలో అమౌంట్ పెట్టడంతో అమౌంట్ రాక యువకులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసుకొని యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్ లలో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని. యువకుల జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ యాప్స్ ను నిషేధించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాము, ప్రశాంత్ ప్రవీణ్ భరత్ హరి దేవరాజు ఉదయ్ పాల్గొన్నారు.




## ఖమ్మం జిల్లా ఆర్ ఐ ఎన్ టి యు సి ఆత్మీయ సమ్మేళనం

**తెలుగు వెలుగు ఖమ్మం**

ఖమ్మం స్థానిక మేకల బిక్షమయ్య ఫంక్షన్ హాల్ లో జిల్లా %ఐఁ% అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన జరిగింది ,ఈ కార్యక్రమానికి 26 సంఘాల,సంఘటిత ,అసంఘటిత, రంగ జిల్లా బాధ్యులు %ఐఁ% మండల ప్రెసిడెంట్లు హాజరైనారు, ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువ నాయకులు శ్రీ తుమ్మల యుగంధర్ గారు , %ఐఁ% రాష్ట్ర వర్కింగ్ జనరల్ సెక్రటరీ లు నాగన్న గౌడ్ , %ఁ% జలీల్, గార్ల ఖమ్మం నగర కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు , ఆళ్ల నిరోషా అంజి రెడ్డి ,%ఎం% రెడ్డి గారు, మందడపు శ్రీనివాస్ %ఐఁ% జిల్లా మహిళా అధ్యక్షులు పద్మ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గార్లు విచ్చేసినారు . ఈ కార్యక్రమాన్ని నిర్వహణ జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ %ఎం% పాషా, నగర %ఐఁ% అధ్యక్షులు సరాల నరేష్ మోహన్ నాయుడు , ఆటో యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, నగర ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, వర్కింగ్ ప్రెసిడెంట్లు %ఎం% ఫజల్,కొంగర సంగయ్య , కెంబసార్తి నాగేశ్వరరావు




## కూకట్పల్లిలో పలు వేడుకల్లో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కే పి హెచ్ బీ రోడ్ నెంబర్ 3 బిజెపి నాయకులు బత్తుల శ్రావణ్ గౌడ్ లావణ్య దంపతుల కుమార్తె ధృతి గౌడ్ హాఫ్ శారీ ఫంక్షన్ కుమారుడు రుత్విక్ గౌడ్ ధోతీ సెర్ మోనీ కి వేడుకలకు కూకట్పల్లి జనసేన కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ఆదివారం హాజరయ్యారు. శ్రవణ్ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రత్యేక అతిథిగా విచ్చేసి ధృతి గౌడ్ , రుత్విక్ గౌడ్ ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలేబోయిన శ్రీనివాస్ ,పులగం సుబ్బు మరియు బీజేపీ నాయకులు జి.వినోద్ కుమార్, హరి బాబు, ఆకుల రాము,పితాని చెంద్ర శేఖర్, రామా నాయుడు, కామేశ్వర్ రావు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 05**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన మేదరి సాయిలు గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు కుమ్మరి శీను, దాదే వెంకటి శ్రీనివాస్ గౌడ్, కర్ణం రవీందర్రావు సింగర్ కుమార్ కుమ్మరి భూమయ్య ఎరుకల ఎల్లయ్య లేని సామెల్ గైని సాయిలు టీఆర్ఎస్ కార్యకర్తలు పలువురు పెద్దలు సాయిలు తదితరులు ఉన్నారు.



## మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న పృథ్వీరాజ్

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2025 జనవరి 05**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు పట్టణంలోని శ్రీ బండల మల్లన్న స్వామి వారి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు యండి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. జాతర మహోత్సవం భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పృథ్వీరాజ్ స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు.అలాగే, మెడికవర్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని, భక్తులకు ఉన్న ఆరోగ్య సంబంధిత సేవలను పొందే అవకాశం గురించి అవగాహన కల్పించారు. భక్తులు ఏవైనా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటే, ఈ వైద్య శిబిరం ద్వారా చికిత్స పొందాలని పృథ్వీరాజ్ సూచించారు. జాతర మహోత్సవం, భక్తుల భక్తి ప్రపత్తులు, ఆరోగ్య సేవలు అన్నీ కలగలిసి మల్లన్న జాతరను మరింత ప్రత్యేకంగా మార్చాయి అని అన్నారు.



## కార్యకర్త కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 05**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం ఇంద్రానగర్ గ్రామానికి చెందిన సామెల్ సార్ గారి తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ సర్పంచ్ రాములు నాయక్, ఉప సర్పంచ్ నాగనాథ్, నాయకులు సంఘన్న ప్రకాష్,అంజన్న, నర్సిలు, తుకారం, సురేందర్, మల్లన్న, లక్ష్మణ్ నాయక్, సాయిలు, సత్తార్, మోహన్, బలరాం, చిన్న విట్టల్, సంజీవ్, నారాయణ, మాణిక్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థి పై చదువుల కొరకు ఆర్థిక సహాయం

### - సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు2025 జనవరి5**

గుమ్మడిదల గ్రామానికి చెందిన దేవర్ల ప్రభాకర్ కుమారుడు దేవర్ల కార్తీక్.. చదువుల్లో బాగా రాణించేవారు. అయినప్పటికీ కుటుంబ పరిస్థితి ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని సంప్రదించారు. ఈ మేరకు విద్యార్థి దేవర్ల కార్తీక్ పై చదువుల కొరకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చదువుల్లో బాగా రాణించి గ్రామానికి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలిందిగా కోరారు. ఇందుకు గాను కార్తీక్ తల్లిదండ్రులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.



# పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కార్మికుల పిఎఫ్ డబ్బులను తక్షణమే కట్టాలి.

**రేపు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.**

**రెండవ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల నిరసన దీక్షలు**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్.**

( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )



మున్సిపల్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, గత నాలుగు నెలల నుండి పెండింగ్లో ఉన్న పీఎఫ్ డబ్బులు తక్షణమే చెల్లించాలని , %జ×ఖ% జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండవ రోజు మున్సిపల్ కార్మికుల నిరసన దీక్షలు మున్సిపల్ కార్యాలయం ముందు కొనసాగింది ఈ సందర్భంగా %ఎ% ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి మున్సిపల్ కార్మికుల యొక్క పీఎఫ్ డబ్బులు కట్టకపోవడం దుర్మార్గమన్నారు . మున్సిపల్ కార్మికులు అనేక రకాలుగా పనులు చేస్తున్న పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పట్టణ ప్రజలకు త్రాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించడం ముందంజలో ఉన్నారు కరోనా సమయంలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేశారు కానీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వలన %జూట% డబ్బులు కార్మిక అకౌంట్ లో జమ చేయకపోవడం అన్యాయం అన్నారు. తక్షణమే వెంటనే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిపోయిన ఇంతవరకు వారి గురించి మాట్లాడకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికులకు వేతనాలు పెంచాలని మైనా డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికుల పైన పని భారం తీవ్రంగా పెరుగుతుంది పనికి తగ్గట్టు వేతనాలు పెరగకపోవడం చాలా బాధాకరం అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం నాలుగు నెలల పెండింగ్ ఉన్న పీఎఫ్ డబ్బులు దక్షిణం చెల్లించాలని రేపు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు చౌదరి %ఝఅవంష్ట్ర% , నగేష్ రవి మాణిక్యం, రుక్కమ్మ మొగులమ్మ సంతోష ప్రమీల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 10 న వచ్చే వైకుంఠ ఏకాదశి ని సాధారణ సెలవు గా ప్రకటించాలి...

**టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ పక్షాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతి...**

తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్. జనవరి 5.



హైందవ సాంప్రదాయంలో సాధారణంగా సంక్రాంతి మినహా పండుగలన్నీ చాంద్రమానం ప్రకారం చేసుకుంటామని వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని మాత్రం సూర్య గమనం ఆధారంగా నిర్ణయిస్తారని, సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన నాటినుంచి ధనుర్మాసం మొదలవుతుందని, ధనుర్మాసంలో వచ్చే శుక్ల ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అని అంటారని ఇది కొన్ని సందర్భాల్లో మార్గశిర మాసంలో, కొన్నిసార్లు పుష్యమాసంలో వస్తుందని, ఇదే రోజు శ్రీ మహావిష్ణువు వైకుంఠ ఉత్తర ద్వారం నుంచి ముక్కోటి దేవతలకు దివ్యదర్శనం అనుగ్రహించాడని పురాణ కథనాలున్నాయని, అందుకే వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారని ఈ పర్వదినం వేకువ జామున వైష్ణవ శైవ క్షేత్రాలలో భక్తులు ఉత్తర ద్వారం నుంచి దేవుడిని దర్శించుకుంటారని ఇది హిందువులకు అన్ని పండుగల మాదిరిగా నే అత్యంత పవిత్రమైన భక్తి శ్రద్ధలతో జరుపునే పండుగ అని రాష్ట్ర దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు ఏకాదశి ఉపవాసం పాటిస్తూ ఘనంగా ఈ పండుగ జరుపుకుంటారని ప్రతీ సంవత్సరం వచ్చే ఇంత పవిత్రమైన పండుగ ను రాష్ట్ర ప్రభుత్వ సాధారణ సెలవు గా ప్రకటించాలని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

# పంట పొలంలో కిందికి వేలాడుతున్న కరెంటు వైర్లు

**ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని విద్యుత్ అధికారులు**

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి



గంగాయిపల్లి గ్రామానికి చెందిన తలారి సురేష్ పొలం మీదుగా వెళ్లే కరెంట్ లైన్ రైతులకు చేతులకు అందే అంత కింద కు వేలాడుతున్నాయి వాటిని ఒక్క స్థంభం వేయమని సంబంధిత అధికారులైన శివ్వంపేట ఏ ఈ కి ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పెడుచేవునా పెడుతూ పట్టించుకోవటం లేదని అదే గ్రామంలో గంగచెరువు దగ్గర ఉన్న ట్రాన్స్ఫుమర్ మరియు పటేల్ కుంట దగ్గర నుండి రైతులకు వెళ్లే లైన్ మరి దారుణంగా కిందకు వేలాడుతున్న పట్టించుకోవటం లేదని రైతులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోక పోతే రైతులకు ప్రమాదాలు జరుగుతాయాని రైతులు హెచ్చరించారు ఈ విషయం పై లైన్ మెన్ ను వివరణ కోరగా నేను కూడా ఎన్ని సార్లు ఏ ఈ కి చెప్పిన పట్టించుకోలేదని తెలిపారు.

# అలరించిన ముగ్గుల పోటీలు

రాయికల్ తెలుగు వెలుగు ప్రతినిధి

రాయికల్ .జనవరి 5.పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గెలుపొందిన మహిళ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గంప ఆనందం, పట్టణ సంఘ ప్రధాన కార్యదర్శి గరిపెల్లి శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జిల్లా లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న మహిళలు తదితరులు పాల్గొన్నారు



# కూకట్పల్లి బ్రాహ్మణ సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు...

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్ పల్లి బ్రాహ్మణ సంఘాల సమాఖ్య అద్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో బాలానగర్ మాజీ కార్పొరేటర్ , బ్రాహ్మణ సంఘం నేత కాందూరి నరేందర్ ఆచార్య సంగం నేతలు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




# చుక్కల్ తీర్త్ గ్రామంలో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం పనుల విషయంలో గ్రామస్తులతో సమీక్ష లో పాల్గొన్నా

**పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 05

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం చుక్కల్ తీర్త్ గ్రామ పరిధిలోని శివారులో రోడ్డు నిర్మాణం పనులకు అవసరం అయినా భూమి యాజమాన్యంలతో చర్చలు జరిపి మీరు పెద్ద మనసుతో ఫార్మేషన్ రోడ్డు కు సహకరించి గ్రామ ప్రజల యొక్క సౌకర్యాల కోసం సహకరించగలరని అని తెలిపిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి అనంతరం మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మేలు జరుగుతుంది అని తెలిపారు. తరువాత సుక్కల్ తీర్త్ మరియు తూకారాం తాండ మధ్యలో నిర్మిస్తున్నా చెరువును చూడడానికి అక్కడికి వెళ్లి పనుల ఏవిధంగా జరుగుతున్నాయో అక్కడ ఉన్నా ఇంజనీర్ లను అడిగి డీసీసీ ప్రధాన కార్యాదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ తెలుసుకున్నారు ఈ పనులను త్వరితగతిన పూర్తిచేయాలనీ అధికారులను చరవాణిలో మాట్లాడి చెప్పడం జరిగింది ఈ ఆయకట్టు ద్వారా రైతులకు దాదాపు మూడు వందల ఎకరాలకు అందుబాటులోకి రానున్నదని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో దామ నాగన్న మాజీ ఎంపీపీ.వైద్యనాథ్ పాటిల్.శివాజి పటేల్.పల్లవి పర్శ రామ్.ఖిరునాయక్ మాజీ సర్పంచ్ లు.రాంకిషన్. లక్ష్మణ్ .బాబు. సురేష్. మాజీ ఎంపీటీసీ బలరాం. మైపతిరావ్. డీలర్ రవీందర్ ముంగీలాల్. రవీందర్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు







# ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు జన్మదిన వేడుకలు నిర్వహించిన డిప్యూటీ మేయర్

కుతుబుల్లాపూర్( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) జనవరి 5

తెలంగాణ ఉద్యమకారుడు, జనం మెచ్చిన నాయకుడు, జన హృదయ నేత ప్రియతమ నాయకుడు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు జన్మదిన సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,లావణ్య మెడికల్ స్టోర్ ప్రోపరేటర్ ఏ. రమేష్, తో కలిసి డిజైర్ సొసైటీ పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేసి చిన్న పిల్లలు సమక్షంలో కట్ చేసి ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నాయకులు కుమార్ రెడ్డి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, రాజు అన్న అభిమానులు శేఖర్, వినయ్, వెంకటేష్, గణేష్, నరేష్, వసంత్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన

**డిఎస్పి చంద్రభాను నాయక్**

తెలుగు వెలుగు ప్రతినిధి

ఖమ్మం : సేవాలాల్ మహారాజ్ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ను సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించారు . ఈ సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఇల్లందు డిఎస్పి చంద్రభాను నాయక్ విచ్చేసి టోర్నమెంట్ నిర్వాహకులు బాలాజీ , కార్యదర్శి రవి నాయక్ , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ , డాక్టర్ భవసింగ్ లతో కలిసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు . అంతకుముందు జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా బంజారా సంస్కృతి సాంప్రదాయాలు , ఆచార వ్యవహారాలతో ప్రదర్శనగా బయలుదేరి సర్దార్ పటేల్ స్టేడియం కు చేరుకోవడం జరిగింది . స్టేడియం ముందు బంజారా ఆటపాటలతో ధూంధాం నిర్వహించారు . ఈ క్రికెట్ పోటీలకు మొదటి బహుమతి డాక్టర్ విజయ చౌహాన్ , డాక్టర్ సుష్మ లత 50వేల రూపాయలు , రెండో బహుమతి డాక్టర్ వెంకన్న 30 వేల రూపాయలను , మూడవ బహుమతి పదివేల రూపాయలను గాంధీ నాయక్ ఆర్ ఎస్ ఐ ప్రకటించారు . ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ పేరుతో వరుసగా రెండవ సంవత్సరం ట్రోఫీని నిర్వహిస్తూ బంజారా యువకులను ప్రోత్సహిస్తున్న అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులను అభినందించారు . భవిష్యత్తు కాలంలో కూడా ఇదే విధమైన స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఉండాలని కొనియాడారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికుమార్ , డాక్టర్ దేవేందర్ , దేవేందర్ శ్యాం కుమార్ , డాక్టర్ ప్రేమ్ కుమార్ , డాక్టర్ వెంకటేశ్వర్లు , డాక్టర్ లక్ష్మణ్ సింగ్ , డాక్టర్ రవికుమార్ , డాక్టర్ విశ్వనాథ్ , డాక్టర్ అరుణ్ , డాక్టర్ రంగారావు , డాక్టర్ రవీందర్ , డాక్టర్ చందు , డాక్టర్ కృష్ణ , డాక్టర్ మోహన్ , డాక్టర్ చంద్రబోస్ , గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .




# ప్రమాదవశాత్తు గుమ్మడిదలలో గడ్డివాము దగ్ధం

**అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి ఘటన స్థలాన్ని పరిశీలించిన**

**సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి**

**బాధిత రైతుకు ఆర్థిక సహాయం అందజేత**

తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2025 జనవరి 5

గుమ్మడిదల గ్రామానికి చెందిన జిన్న కనకయ్య గడ్డివాము ఆదివారం ప్రమాద వశాత్తు పూర్తిస్థాయిలో దగ్ధమైంది.. స్థానికుల సమాచారం మేరకు విషాన్ని తెలుసుకున్న సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం హుటాహుటిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయంగా 10,000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయాలని

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 5 తెలుగు వెలుగు న్యూస్**



వనపర్తి పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలోని, పెబ్బేరు, శ్రీరంగాపురం, గోపాల్ పేట్,రేవల్లి, వనపర్తి, పెద్దమందడి ఖిల్లా ఘణపురం మండలాలలోని పలు గ్రామాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకుఈనెల 7వ తేదీ మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేయనున్నారు.కావున ఆయా మండలాల పరిధిలోని లబ్ధిదారులు హాజరై చెక్కులను పొందాలని విజ్ఞప్తి ఇట్టి కార్యక్రమానికి పీసీసీ డెలిగేట్స్ వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటీల చైర్మన్ వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు అన్ని మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండలాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు వ్యవసాయ అనుబంధ సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు ఎన్ ఎస్ యు ఐ విభాగం నాయకులు మహిళా సంఘాల అధ్యక్షురాలు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# వనపర్తి పట్టణం లో వ్యవసాయ మార్కెట్ ని సందర్శించిన

## కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్

**వనపర్తి ప్రతినిధి జనవరి 5 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి పట్టణం లో వ్యవసాయ మార్కెట్ ను వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ పంట దిగుమతులు ఎగుమతుల గురించి చర్చించారు. రైతులకు గిట్టుబాటు ధర అందుతుంద అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్లో రైతులకు గిట్టుబాటు ధర ఆశించినట్లుగా అందట్లేదని రైతుల తెలుపుతున్నారు. రైతుల గిట్టుబాటు ధర ఎందుకు రావట్లేదని మార్కెట్ సెక్రెటరీ సరోజ ను మార్కెట్ యార్డ్ చైర్మన్ ను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మార్కెట్లో చాటాదారులు రైతులను ఇబ్బందులను గురిచేస్తున్నట్లు తెలుస్తుందనీ రైతుల చే అనుమతి లేకుండా అధిక మొత్తం లో వేరుశనగ తీసుకు%శీ%టున్నారని గిట్టుబాటు ధర లేక రైతులు బాధ పడుతుంటే చాటాదారులు ఇష్ట రీతిగా వేరుశనగ తీసుకోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు తెలిపారు. సుమారు ఒక రైతు నుంచి 30 కిలోలు చాటాదారులు తీసి పెడితే తిరిగి కాంటాను చేపించి రైతుకు అందే విధంగా 2040 రూపాయలు రైతుకు లబ్ధిచెందే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఇంత పెద్ద స్థాయిలో చాటాదారులు రైతులను ఇబ్బంది పెడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.రైతు పండించే ప్రతి ధాన్యం రైతుకే చెందే విధంగా చేయాలని కోరారు. వనపర్తి నియోజకవర్గానికి వ్యవసాయంలో మంచి పేరుగాంచిందని ఆ పేరును అలాగే ఉండే విధంగా అందరు సహకరించాలని కోరారు..అధికారులు ప్రజాప్రతినిధుల మీద నమ్మకం తోటి వనపర్తి పట్టణ మార్కెట్ యార్డ్ కి రైతులు వస్తున్నారని ఆ నమ్మకాన్ని అలాగే పెంపొందించుకోవాలని కోరారు.



# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి :

## ఎమ్మెల్యే బండారి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటిని కాపాడుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఉప్పల్, జనవరి 5 : సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటిని కాపాడుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారంలోని అన్నపూర్ణకాలనీలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి(%మీూా దీష్టుఅఝతీఱ% ), కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ హాజరయ్యారు. ముగ్గులను పరిశీలించి, మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీవాసులు, సంఘాల ప్రతినిధులు సమిష్టిగా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు పూర్తిచేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, నేతలు దేవులపల్లి యాదగిరి, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాల కు అడ్డ చందానగర్ జిహెచ్ఎంసి సర్కిల్

## టౌన్ ప్లానింగ్ అధికారుల వల్లే ప్రభుత్వ ఆదాయానికి గండి

**ఇష్టారాజ్యంగా నిబంధనలు అధిక్రమించి అక్రమ అంతస్తుల నిర్మాణాలు**

**గుడ్లప్పగించి చూస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు**

**పట్టించుకోవడం లో విఫలమవుతున్న ఉన్నతాధికారులు**

**శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

అవినీతి పై ఉక్కుపాదం మోపుతామన్న పై స్థాయి ఆదేశాలను కొందరు అధికారులు తుంగలో తొక్కుతున్నారు. అందుకు నిదర్శనం చందానగర్ సర్కిల్ లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాల భాగోతమే. ముఖ్యంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖనమెట్ గ్రామ శివారు లో గేమ్స్ ఆస్పటల్ వెనకల ఆకాశమే హద్దుగా అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. కొన్ని చోట్ల 150 నుండి 200 గజాల లోపు సెల్లార్ జి ం 6 అంతస్తుల భవనాలు నిర్వహిస్తున్నారు. అంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలా ఎవరు పడితే వారు అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న వారి నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులు వసూలు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు పట్టణ ప్రణాళిక విభాగం పై గుప్పు మంటున్నాయి. దీంతో జీహెచ్ఎంసీకి రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయం కాస్త టౌన్ ప్లానింగ్ అధికారుల జేబుల్లోకి వెళుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చందానగర్ సర్కిల్-21 పరిధిలో ఖానమేట్ గ్రామ శివారు లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్ధంగా భారీ షెడ్లు నిర్మిస్తున్నారు. అలాగే గ్రౌండ్ ప్లస్ 2 పర్మిషన్ తీసుకుని అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. ఇలా ఎవరికి తోచినట్లు వారు అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులు ఏం చేస్తున్నారు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గత కొన్ని రోజులుగా చందానగర్ సర్కిల్ లో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు చర్యలు చేపట్టిన తిరిగి మళ్ళీ కిందిస్థాయి అధికారుల ప్రోద్బలంతో ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలు వెనక టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, చైన్ మెన్ లు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్కడ నిర్మాణాలు అడ్డుకోవాల్సిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు దగ్గరుండి మరీ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం అధికారుల వైఫల్యానికి నిదర్శనమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతోనే అక్రమ కట్టడాలుజోరుగా సాగుతున్నాయి. ఎలాంటి అక్రమ నిర్మాణాలైన ప్రోత్సహించకుండ కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తరచు చెపుతూ వుంటారు. కానీ ఆచరణలో మాత్రం అందుకు పూర్తిగా వీరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అక్రమ నిర్మాణ దారులు ఇష్టాను సారంగా రెచ్చిపోయి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తునే ఉన్నారు.టౌన్ ప్లానింగ్ అధికారుల వల్లే ప్రభుత్వ ఆదాయానికి గండి నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలకు అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి డి డి ల రుపెన డబ్బులు చెలించాల్సి ఉంటుంది కానీ వాటిని తుంగలో తొక్కినట్లు వ్యవహరిస్తూ డి డిలు చెలించకుండా అడ్డ దారిలో అక్రమంగా అంతస్తుల మీద అంతస్తులు నిర్మిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అక్రమ నిర్మాణాలను నిరోధించాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు మామూళ్లు పుచ్చుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్యహిస్తున్నారన్న ఆరోపణలు ఎన్నో ఉన్నాయి. అక్రమ నిర్మాణాలు అంటేనే అధికారులకు బంగారు బాతు గుడ్లు పెట్టె విధంగా తయారయ్యాయి.

**గుడ్లప్పగించి చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..**

వడ్డించేవాడు తనవాడైతే ఏ మూలకు కూర్చున్న అందుతుందా అన్న సామెత అక్షరాల కొట్టొచ్చినట్లుగా ఉంది వ్యవహారం. అనుమతులకు విరుద్ధంగా ఎలాంటి సెట్ బ్యాకులు లేకుండా అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తులు నిర్మిస్తున్న చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేమి పట్టనట్టు




వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా జి హెచ్ యం సి అధికారులు బిల్డర్లతో చేతులు కలిపి వారితో వ్యాపారం చేస్తున్నారని స్థానికులు అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి అక్రమ కట్టడాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోని వాటిని టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేయాలని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.

**పూర్తిగా అవినీతి కేరాఫ్ టౌన్ ప్లానింగ్**

పట్టణ ప్రణాళిక విభాగంలో చైన్ మెన్ నుండి పై స్థాయి అధికారి వరకు జీహెచ్ఎంసీలో మామూళ్లకు అలవాటు పడడం వల్లనే ప్రతి వీధిలో అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి అన్న విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రతినెల అధికారులకు జీతాల కంటే అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఆదాయం మామూళ్లే లక్షలు దాటి కోట్లలో వెనకేస్తున్నారనే విమర్శలు కో కోలలు ..చందానగర్ సర్కిల్ 21 చుట్టు చక్కర్లు కొడుతున్నాయి.ఈ లెక్కన అధికారుల అవినీతి సంపాదన ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులు మౌనం వహించడంతో కిందిస్థాయి అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా అవినీతి రాజ్యమేలుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూతూ మంత్రంగా అధికారులు తీసుకుంటున్న చర్యలతో ఫలితం ఉండదని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు అక్రమ నిర్మాణాల పైన టౌన్ ప్లానింగ్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని చెప్పిన ఎలాంటి చర్యలు తీసుకోని దుస్థితి నెలకొందని ఇప్పటికైనా పరిస్థితిని సమీక్షించాల్సిన అవసరం ఉందని వాపోతున్నారు. జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్, ఉప కమిషనర్ లు స్పందించి అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన చందానగర్ సర్కిల్ 21 నీ.. ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై అందుకు ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే జిహెచ్ఎంసి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా

**సాగు భూములకే సాయం పట్ల సంతోషం వ్యక్తం చేసిన**

**కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి**

**మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు యాదయ్య ముదిరాజ్**

**వనపర్తి ప్రతినిధి జనవరి 5 తెలుగు వెలుగు న్యూస్**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని వ్యవసాయాన్ని పండుగ చేయాలని ఉద్దేశంతో నిన్న సాయంత్రం జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు భరోసా పై కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు యాదయ్య ముదిరాజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సమద్ ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 26 నుండి అంటే రాజ్యాంగం జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు మూడు పథకాలను అమలులోకి తేవడం పట్ల చాలా సంతోషకరమని సాగుచేసిన భూములకే రైతు భరోసా కింద ఎకరాకు 12 వేలు చెల్లింపు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కుటుంబ రైతులందరికీ ఏడాదికి రూ 12 వేలు అందించడం అదేవిధంగా 10 ఏళ్లు ఎదురు చూస్తున్న నిరుపేద ప్రజలు అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయం చేయాని రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్లకు, పరిశ్రమల భూములకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, వందల ఎకరాలను కబ్జా చేసిన నాయకుల భూములకు ఇచ్చి రైతు బంధు పేరుతో రూ 22 వేల కోట్లు ప్రజాధనాన్ని బీఆర్ఎస్ నాయకులు దుర్వినియోగం చేసి నిజమైన రైతులకు ఇవ్వకుండా అసాములైన పెద్ద పెద్ద రైతులకు ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా తయారు చేసింది తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఎలాంటి షరతులు లేకుండా సాగు చేసి పంట పండించే ప్రతి రైతుకు అందే విధంగా పంట పెట్టుబడి కోసం ఆర్థిక సాయం ప్రకటించిన రైతు భరోసా ఇవ్వడం పట్ల చాలా సంతోషకరమైన విషయమని అలాగే పాలమూరు ముద్దు బిడ్డ అయినా దివంగత నేత ఎస్ జైపాల్ రెడ్డి పేరుతో పాలమూరు ప్రాజెక్టుకు పేరు పెట్టడం చాలా సంతోషమని తెలియజేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం పైన ప్రజల ఆశీస్సులు,దేవుని దివ్యనలు ఉండేలా ప్రార్థించాలని ప్రజలను కోరుతున్నాను.

# ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా :

## ఎమ్మెల్యే వెంకటేశ్

**కాచిగూడ,జనవరి 5:తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్(%మీూా ఎవఅఓఙవంష్ట్ర%) అన్నారు. గోల్నాక డివిజన్ శ్యామ్‌నగర్,తదితర బస్తీలలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య పాదయాత్ర నిర్వహించి సమస్యలను తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా బస్తీవాసులు కొన్ని రోజులుగా లోప్రెషర్ నీటి సమస్య తలెత్తుతుందని, స్పీడ్‌బ్రేకర్లు, సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలో పెండింగ్‌లోని ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ డివిజన్‌లోనైన డ్రైనేజీ, నీటి సమస్య వచ్చిన వెంటనే అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గంలోని డివిజన్‌లను అభివృద్ధిచేస్తూ, మౌళిక సదుపాయలు



కల్పించేందుకు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలను సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. బస్తీలో ఉన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికై కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేశ్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్, బుచ్చిరెడ్డి, ప్రభాకర్ ముదిరాజ్, పడకంటి అంజయ్యచారి, లక్ష్మి ముదిరాజ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య పరీక్షలు మందులు అందజేత

**తెలుగు వెలుగు ఆలేరు మండలం జనవరి 5**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో అభయ ఆస్పత్రి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సహకారంతో ఆదివారం ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి పలు రకాల మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సొంత నిధులతో ఒక దినం వారి షుగర్ లెవెల్స్ పరీక్షల పరికరం మరియు బీపీ లెవెల్ పరీక్ష పరికరం అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ప్రతిరోజు ఈ పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు నిరంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి తగిన వైద్యుల సూచన మేరకు మందులు ఆరోగ్య వ్యాయమ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు జాంగిర్, కాల్వ నర్సిరెడ్డి, శ్రీశైలం, ఆశా వర్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా గ్రామ శాఖ అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

**తెలుగు వెలుగు ఆలేరు మండలం జనవరి 5**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గని మురళి గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంద్రు జాంగిర్, ఉపేందర్, నాగరాజు, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

**తెలుగు వెలుగు కోరుట్ల జనవరి 5:-**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా అవార్డు గ్రహీత ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్లకు చెందిన అడ్లగట్ల గంగాధర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, ఫంక్షన్ హాల్ యజమాని కటుకం జగదీశ్వర్, అబాకస్ శిక్షకులు అడ్లగట్ల గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పండగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార అవార్డులు

**రామాయంపేట తెలుగు వెలుగు**

పురపాలక సంఘం రామాయంపేటకు చెందిన మహాత్మ జ్యోతి బాపూలే కమిటీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని శ్రీనివాస్ ముదిరాజ్ కు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార అవార్డును శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అందజేశారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల చేతిలో భారతీయులు అల్లాడిపోతున్న సమయంలో పెద్దదారి వ్యవస్థను కూకటివేళ్లతో సహా కదిలించిన మహాత్ముడు అని తనను జైలులో నిర్బంధించగా జైలు గోడలను బద్దలు కొట్టుకొని వచ్చిన మహాబలవంతుడని ఉన్నవారి దగ్గర దోచి లేని వారికి పంచి పెట్టే వాడని బలహీన వర్గాల ఆశాజ్యోతి పండగ సాయన్న అంటూ పండగ సాయన్న గురించి తాను చేసినటువంటి ఎన్నో సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పాశం యాదగిరి మహిపాల్ యాదవ్ నిజ్జన రమేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## సిపియం మండల కార్యదర్శి :షేక్ యాకుబ్

**తెలుగు వెలుగు గరిడేపల్లి మండల ప్రతినిధి జనవరి 5:**

గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామములో రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల చేయటం జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని యాకూబ్ అన్నారు కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూస్తుందని కూలీలు అసంఘటిత రంగ కార్మికులకు వలసలు పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు బిఆర్ యస్ ను తిరస్కరించి,కాంగ్రెస్ ఆరు గారెంటీల అనేక వాగ్దానాన్ని నమ్మి ప్రజలు కాంగ్రేస్ ను గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని యాకూబ్ అన్నారు కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా విజయవంతంగా అమలు చేస్తూ కార్పొరేటర్లకు దేశ సంపదను దోచిపెడుతుందని అన్నారు.గ్యాస్, రోజు వారి వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు మేధావులు ప్రతి ఒక్కరు సిపిఎం పార్టీకి అండగా నిలవాలని లౌకిక ప్రజాస్వామిక విలువల ప్రజల్ని పోరాటాలకు సంబంధించి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రేవూరి హుస్సేన్, కపిల్, టేకుమట్ల సత్యం, బండ్ల వెంకన్న, పోలేపల్లి లచ్చయ్య, పిట్ట కృష్ణ, గుణగంటి సైదమ్మ, ఎల్ కిరీటమ్మ, బి స్వప్న,నిమ్మల మౌనిక, బన్నీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మా ఐ కేర్ కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**తెలుగు వెలుగు బ్యూరో కోరుట్ల న్యూస్ (జనవరి 05):**

పట్టణంలోని మా ఐ కేర్ ఆప్టికల్స్ కోరుట్ల ప్రెస్ క్లబ్,లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లబించించినట్లు నేత్రవైద్య వైద్యులు డా.ముబీన్ అన్నారు. శిభిరాన్ని ఇండియన్ మెడికల్ రాష్ట్ర నాయకులు, వైద్యులు డా.అనూప్ రావు, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్ర శేఖర్, లయన్స్ క్లబ్ విజాన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుదారి దత్త గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శిభిరంలో సుమారు 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 52 మందికి కంటిలో పొరలు ఉన్నాయని నిర్ధారించారు. వీరిని సోమవారం కరీంనగర్ తరలించి ఉచిత రవాణా భోజన వసతులతో కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, పాత్రికేయులు కల్వకోట చంద్ర ప్రకాష్, సలీమ్ ఫరూక్, మహమ్మద్ హైమత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తోంది.

## - ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్.

**జన్నారం5 జనవరి (తెలుగు వెలుగు )**

రైతన్న మేలుకోరే ఏకైక ప్రభుత్వం తమ కాంగ్రెస్ దే అనని,అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం కడెం మండలంలోని కడెం ప్రాజెక్ట్ దిగువన రబీ పంట సాగు చేసే రైతుల వ్యవసాయ పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కడెం ప్రాజెక్టు మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం 9 కోట్ల46 లక్షలు మంజూరు చేసిందని, పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకోని పూడికతితకు పూనుకుందని తెలిపారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ ను గాలికి వొదిలేసిందని మండిపడ్డారు. 1సంవత్సరంలోనే ప్రాజెక్టుకు పునర్ వైభవం తీసుకోచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కడెం ప్రాజెక్ట్ మళ్ళీ పూర్వవైభవం సంతరించుకుందని ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. యాసంగి పంట పండించే రైతులు నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. 17వేల ఎకరాలకు నిరందుతుందని, సకాలంలో పంటలను పండించాలన్నారు. త్వరలో రైతు భరోసా పథకం కింద 12వేల రూపాయలు అందిస్తామని తెలిపారు.సాగు రైతులతో పాటు కౌలు రైతులకు సైతం ప్రభుత్వం చేయూత నందించనుందని పేర్కొన్నారు. కొందరు మూరు?లు రైతులను తప్పుద్రోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి.

## - ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.

**లక్షెటిపేట, జనవరి 05:( తెలుగు వెలుగు ):**

ప్రభుత్వ ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే స్థానిక అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆదివారం మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ హాస్పిటల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పర్యవేక్షించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ...... ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం త్వరితగతులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణంలో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా చూడాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. మూడు మండలాలు ప్రజలకు ఈ ప్రభుత్వాసుపత్రి ఉత్తమమైన సేవలందించే విధంగా అధికారులు పనిచేయాలని అన్నారు. ఆసుపత్రిలో ఎలాంటి సిబ్బంది కొరత, అన్ని రకాల సదుపాయాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# టైగర్ జోన్ నీ వెంటనే రద్దు చేయాలి.

## - అదిలాబాద్ ఎంపీ కి వినతి

## పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం.

టైగర్ జోన్ అంశాల వల్ల ప్రజలు ఎన్నోవస్తులు పడుతున్నారని వెంటనే టైగర్ జోన్ ను రద్దు చేయాలని పిడిఎస్యు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ప్రభంజనం కోరారు. ఆదివారం జన్నారం మండల కేంద్రంలో అదిలాబాద్ ఎంపీ ఎడం నాగేష్ నుమర్యాదగా కలిసిపలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

ఎంపీ తో జన్నారం మండల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభంజనం మాట్లాడుతూ టైగర్ జోన్ నీ వెంటనే రద్దు చేసి స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించాలని ఎంపీని కోరడం జరిగిందని,రోజురోజుకీ అటవీ శాఖ అధికారుల ఆగడాలు ఎక్కువైతున్నాయని , ఫారెస్ట్ అధికారుల బెదిరింపులకు అడ్డుకట్ట వేయాల్సిందిగా ఎంపీకి వివరించారు. టైగర్ జోన్ పరిధిలోని రాకపోకల మీద ఆంక్షలు ఎత్తివేయాలని కోరారు. అడవిలోకి వెదురు సేకరణ కోసం అనుమతి ఇవ్వాలని.వెదురు ఉత్పత్తుల మీద నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని, కోరగా ఎంపీ పార్లమెంటులో ఈ విషయాన్ని చర్చిస్తానని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



# పట్టణ కమిటీని రద్దు చేశాం.

## - అంబేద్కర్ మండల కమిటీ అధ్యక్షుడు రాందాస్

**లక్షెట్టిపేట, జనవరి05: ( తెలుగు వెలుగు ):**

అంబేద్కర్ యువజన సంఘం నియమ నిబంధనలు అతిక్రమించినందుకు పట్టణ కమిటీని రద్దు చేసినట్లు ఆ సంఘం మండలాధ్యక్షుడు ముల్కల రాందాస్, ప్రధాన కార్యదర్శి భైరం రవి లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత కొన్ని నెలలుగా పట్టణ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తమ పరిధిని విస్మరించి ప్రవర్తించడం బాధాకరమన్నారు. పలుమార్లు ఇప్పటికే నియమ నిబంధనలు పాటించాలని హెచ్చరించినప్పటికీ కూడా తమ విధానాలు మార్చుకోకపోవడంతోనే తప్పనిసరి పరిస్థితుల్లో కమిటీని రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. పట్టణ కమిటీని గతంలో ఏర్పాటు చేసిన క్రమంలోనే నిబంధనల మేరకు పని చేయాలని, అంబేద్కరిజంను కాపాడాలని వారికి స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. హద్దులు దాటి సీనియర్స్ కు విలువ లేకుండా చేయడం, కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే వ్యవహరించడంతో పట్టణ కమిటీని రద్దు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా త్వరలోనే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను కలిసి అసంపూర్తిగా ఉన్నటువంటి అంబేద్కర్ భవన్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి సహకరించాలని కోరనున్నట్లు తెలిపారు. అదే విధంగా రాబోయే రోజుల్లో సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రచిస్తున్నామన్నారు. అంబేద్కర్ యువజన సంఘం కోసం అధికారిక వాట్సాప్ గ్రూప్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రద్దు చేసిన పట్టణ కమిటీ లోని సభ్యులను వెసులుబాటును బట్టి మండల కమిటీలోకి తీసుకుంటామన్నారు. ఇకపై ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సంఘం నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పాత విధానంలోనే మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ సభ్యులందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, చిప్పకుర్తి నారాయణ, అవునూరి లచ్చన్న, మాజీ మండలాధ్యక్షుడు దొంత నర్సయ్య, అసాది పురుషోత్తం,బిరుదుల ధర్మయ్య,లింగంపల్లి వెంకటేష్, చొప్పదండి రమేష్,గరిసే రవీందర్, పెండెం సత్తన్న, మినుముల జనార్దన్,చుంచు రమేష్, కలాల రమేష్, గొడిశెల రవీందర్, మంచాల రాయలింగు, ముల్కల రంజిత్, బండి శ్రీనివాస్,గోడిశెల రాజేష్, సురమళ్ళ ఏసన్న, గుత్తికొండ శ్రీధర్,మామిడి సందీప్,కోడి ప్రేమానందం, మినుముల శాంతి కుమార్,చాతరాజు రమేష్,మాజీ పట్టణ అధ్యక్షులు బోనగిరి కుమార్, బోనగిరి మహేష్,లింగంపెల్లి తిరుపతి,వేముల ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మ రక్షణకు క్రమశిక్షణకు కరాటే దోహదం

## - నీలం మధు ముదిరాజ్.

## - సక్సెస్ శోటోకాన్ కరాటే 8 వ రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో - నీలం మధు

**సంగారెడ్డి/ జనవరి 5 / తెలుగు వెలుగు :**

స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ మరియు బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8 వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని వారు సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను నీలం అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, %వఇ% సర్పంచ్ మల్లారెడ్డి,మోకిలా వెంకటేష్, రాజు గౌడ్,బాలు,సతీష్, పాండు,గోపాల్, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.






# పెద్ద చెరువు నుండి పంట పొలాలకు నీళ్లను వదిలిన ఝాన్సీ లింగాపూర్ గ్రామస్తులు

**రామాయంపేట తెలుగు వెలుగు**

రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో పెద్ద చెరువు నుండి పంట పొలాలకు నీటిని వదలాలని లింగాపూర్ గ్రామస్తులు యువకులు కలిసి ఆదివారం రోజున తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా మత్స్యకార శాఖ గ్రామ చైర్మన్ మానెగల రామకృష్ణయ్య మాట్లాడుతూ గ్రామమాజీ సర్పంచ్ పంబాల జ్యోతి శ్రీనివాస్ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి ఆయకట్ట మాజీ చైర్మన్ సాకలి పోచయ్యలు అందరం కలిసి రామాయంపేట మండల తహసిల్దార్ రజనీకుమారి వద్ద పర్మిషన్ తీసుకుని పెద్ద చెరువు నుండి పంట పొలాల్లోకి నీటిని వదిలామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మత్స్యకార శాఖ గ్రామ చైర్మన్ మానెగల రామకృష్ణయ్య గ్రామ మాజీ సర్పంచ్ పంబాల జ్యోతి శ్రీనివాస్ ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి ఆయకట్ట మాజీ చైర్మన్ సాకలి పోచయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# తెలుగు వెలుగు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్

**తెలుగు వెలుగు జనవరి 5 ఇల్లంతకుంట**

ప్రజలకు నిరంతరం సమాచారం అందించడంలో పత్రికల పాత్ర కీలకమని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో తెలుగు వెలుగు తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం జరిగే సంఘటనలు ప్రజలకు చేరే వేయడంలో తెలుగు వెలుగు దినపత్రిక కీలక భూమిక పోషిస్తుందని, ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు వారధిగా నిలుస్తుంది అన్నారు. ప్రజలకు నిజాన్ని నిర్భయంగా తెలియజేసినప్పుడే పత్రికలకు మరింత విలువల పెరుగుతాయని తెలుగు వెలుగు దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ రెడ్డి ,సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మారుపాక అనిల్ కుమార్, సీనియర్ పాత్రికేయులు సాక్షి రిపోర్టర్ కొయ్యడ రాజయ్య, తెలుగు వెలుగు మండల రిపోర్టర్ బండారి శ్రీనివాస్, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు



# మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## - పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

**పటాన్చెరు / జనవరి 5 /తెలుగు వెలుగు :**

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రమణి జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు రమణి జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి గారు,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి రమణి సన్నిహితులు స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళలకు ఎల్వోసీ అందజేత

## ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబం

**ధర్మారం -తెలుగు వెలుగు జనవరి 05**

ధర్మారం మండలం నరసింహులపల్లి గ్రామానికి చెందిన లైసెట్టి లక్ష్మీ అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో పలువురు కాంగ్రెస్ నాయకులు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మూడు లక్షల రూపాయల విలువైన ఎల్వోసీ ని ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో లక్ష్మీ కుటుంబానికి విప్ లక్ష్మణ్ కుమార్ అందజేశారు. దీనితో హైదరాబాద్ లోని ఎం ఎన్ జె ఆసుపత్రిలో చికిత్స పొందుతామని భాదితకుటుంబ సభ్యులు తెలుపుతు విప్ కు ధన్యవాదాలు తెలిపారు.



# పొలంలో పడి ఊపిరి ఆడక ఓ వ్యక్తి మృతి

**రామాయంపేట తెలుగు వెలుగు**

రామయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పొలంలో పడి ఊపిరాడక ఓ వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రాయలపూర్ గ్రామానికి చెందిన గజం చంద్రం తన వ్యవసాయ పొలం వద్ద పొలం మడిని చేతిపారతో చదును చేస్తుండగా ప్రమాద వశాత్తు నీటిలో పడ్డాడని ఆది గమనించిన కుటుంబ సభ్యులు తనను వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా దారి మధ్యలో మృతి చెందాడు అని వారు తెలిపారు.



# వికలాంగులకు బస్సు పాసులు అందజేసిన వీరాచారి.

## వికలాంగులకు అండగా ఉంటా

**శంషాబాద్. జనవరి 5. తెలుగు వెలుగు .**

వికలాంగుల సంక్షేమానికి తాను కృషి చేస్తాను అని మాజీ వార్డ్ సభ్యులు కే. వీర చారి అన్నారు ఆదివారం నాడు శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో ఉన్న 25 మంది వికలాంగులకు తన సొంత ఖర్చుతో ఉచిత డిస్ట్రిక్ బస్ పాసులను హైదరాబాద్ ఆర్టీసీ డిపో 2 అధికారులు నాయిని అంజయ్య అద్వర్యం లో పంపిణి చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ వికలాంగులకు అందుబాటులో ఉంటానని అన్నారు. వారికి ఏ ఆపద వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ. అండగా ఉంటానని స్పష్టం చేసారు. గ్రామాన్ని అభివృద్ధి పదం లో నడిపించేందుకు తాను ముందుంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో సుల్తాన్పల్లి గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు కె. వీరాచారి , పి. భీష్మ గౌడ్ , బి. నరేష్ , బి. రాజు, బి. శేఖర్, డి. కుమార్ . కృష్ణ దివ్యగులు రమేష్ , లలిత , రాజు తదితరులు పాల్గొన్నారు .



# 'సూరారం గ్రామంలో "పంబారట్టు వేడుక'

- హాజరైన వందలాది అయ్యప్ప భక్తులు
- కన్నె స్వాముల పేటతుల్లులు.. మహిళల మంగళహారతులు
- జనసంద్రంగా మారిన గ్రామం

**మహాదేవ్ పూర్ జనవరి 05**

**తెలుగు వెలుగు**

మహాదేవ్ పూర్ మండలం సూరారం గ్రామంలో అయ్యప్పస్వామి పంబారట్టు మహోత్సవం నాగరాజు అయ్యగారు, ఆలయ అర్చకులు సత్యనారాయణ గ్రామంలోని మాలధారణ భక్తులు వైభవంగా నిర్వహించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అయ్యప్పను అలంకరించిన ఊరేగింపు వాహనంపై ప్రతిష్ఠించారు. గ్రామంలోని శివాకేశవాలయం నుంచి దీక్షాపరులు, భక్తుల ఆధ్వర్యంలో స్వామి ఊరేగింపు వైభవంగా ప్రారంభించారు. మహిళలు మంగళహారులతో స్వాగతం పలకగా భక్తులు మొక్కులు సమర్పించారు. అయ్యప్ప మాలాధారణ స్వాములు భక్తి పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు, అనంతరం పవిత్ర గోదావరి నదిలో అయ్యప్ప విగ్రహాన్ని ప్రతిష్ఠించి పండితులు నాగరాజు శర్మ వేదమంత్రోచ్చరణల నడుమ అయ్యప్పస్వామిని కొలుస్తూ పాలు, పెరుగు, నెయ్యి, భస్మం(విభూది), పంచదార, చందనం, పసుపు, పండ్లు, తేనె, జలంతో వేలాదిగా తరలివచ్చిన మాళదారులు, భక్తుల సమక్షంలో అభిషేకం చేశారు. అభిషేక సమయంలో ఆకాశంలో గరుడ పక్షులు సంచరించడంతో అయ్యప్పస్వామి గరుడ రూపంలో వేడుకను తిలకించేందుకు వచ్చాడని మాలధారణ స్వాములు చేతులు జోడించి స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్మరించారు. అనంతరం అయ్యప్పస్వామి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పొడి శెట్టి రమేష్ బండం విశ్వాస్ రెడ్డి మరియూ కన్య స్వాములు కత్తి స్వాములు గంట స్వాములు గధ స్వాములు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# గంగాధర క్షేత్రంలో అయ్యప్ప స్వామి పడిపూజ

**తెలుగు వెలుగు జనవరి 5 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో ప్రముఖ పురోహితులు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభోగ నిర్వహించారు. పడిపూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 పడిమెట్లకు పూజలు చేశారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిరు పేద కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ నేతలు

- మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి
- పిఎసిఎస్ డైరెక్టర్ .బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేశం పుల్లరెడ్డి

**తెలుగు వెలుగు జనవరి 5 కల్వకుర్తి**

కల్వకుర్తి మండలం మర్చాల గ్రామంలో కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కదారి వెంకటయ్య(సీతరాములు)మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మార్చాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వెంకటయ్య తల్లి అయిన బాలమ్మ కి 5500 /-వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వట్టేపు బాలయ్య,మాజీ సర్పంచ్ సునీత వెంకటరెడ్డి వట్టేపు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్ మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్ రావు మాజీ వార్డు సభ్యులు రామ్ రెడ్డి డొక్క లింగం నరేష్ గౌడ్,చెదురుపల్లి కృష్ణయ్య కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్ పార్టీ సినియర్ ఎండి నిజం సర్కార్ తాండ్ర తిరుపతయ్య యువ నాయకులు వట్టేపు గణేష్ రాజు జంగయ్య తదితరులు పాల్గొన్నారు



# సెక్రటేరియట్ ఉద్యోగ సంఘం ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించిన ప్రేమ్

## అభినందించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**తెలుగు వెలుగు జనవరి 5 కల్వకుర్తి**

మారుమూల రెడ్యతాండ నుంచి తెలంగాణ రాష్ట్రం డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ ఉద్యోగ సంఘం ఎన్నికల్లలో ప్రధాన కార్యదర్శి గా భారీ మెజార్టీతో విజయం సాధించిన జరుపులావత్ ప్రేమ్ కు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ఈ రోజు రాష్ట్ర సెక్రటేరియేట్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉద్యమమే తన ఊపిరిగా పెట్టుకొని విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషిస్తూనే గ్రూప్ 2 ఉద్యోగం సాధించి రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగం చేస్తూ గత ప్రభుత్వంలో బంగారు తెలంగాణలో భాగమై ఇప్పుడు ప్రజా పాలనలో భాగంగా పనిచేస్తూ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించాలని 10 సంవత్సరాలు పోరాటం చేసి ఇప్పుడు తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా జరిగిన ఉద్యోగ సంఘ ఎన్నికలలో ప్రేమ్ భారీ మెజారిటీ తో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ జిల్లెల్ల దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవి గౌడ్ రమణ గౌడ్ బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# హస్తన్ని విమర్శించే నైతికత బిఆర్ఎస్ కు లేదు

- స్థాయిని మించిన మాటలతో కోటలు కట్టలేరు
- క్వారీల కాంట్రాక్టర్లు ఎవరి బినామీలు?
- చిట్టా విప్పితే పుట్టగతులు ఉండవు
- గీతకు చరమగీతం పాడిన హస్తం నేతలు

**మహాదేవపూర్ జనవరి 05 తెలుగు వెలుగు**

ప్రస్తుతమున్న ఇసుక క్వారీల కాంట్రాక్టర్లు అందరూ కూడా మీ బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్లే అయినా కూడా మా మంత్రి ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ఉంటున్నాడు. నీవు మా కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ వాళ్ళను విమర్శించావు ఈరోజు బిఆర్ఎస్ పార్టీ లో ఉండి మా పార్టీ వాళ్ళను విమర్శిస్తున్నావు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళను విమర్శించిన అంత మాత్రాన నీవు సెలబ్రెటీ కాలేవు నిన్ను ఎవరైతే ప్రోత్సహిస్తున్నారో వాళ్లు ఎన్నటికీ సెలబ్రిటీ కాలేరు. గుర్తుపెట్టుకో గీత ఎప్పటికైనా పులి పులి నే.. నక్క నక్కనే. నీ మాటలను నిన్ను చూస్తే ఆడ జాతికి సిగ్గుచేటు ఇకనైనా నీ మాటలు మానుకో లేకుంటే నీకు తగిన బుద్ధి చెప్పక తప్పదు నీవు మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ వాళ్ళను ఎట్లా పడితే అట్లా మాటలంటుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నాం. ఎంక్వయిరీ చేసుకో ఇప్పుడున్న ఇసుక క్వారీలు కూడా మీ బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్ళవే బోయుడు లేని గొర్రె మందల్లా ఉంది నీ వ్యవహారం అంతా మా నాయకులను విమర్శించే స్థాయి నీది కాదని హెచ్చరిస్తున్నాం అని కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ కోట సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య లు ఉన్నారు.



# కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్పూర్ / జనవరి 5 / తెలుగు వెలుగు :**

నూతన కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో గల విగ్నేశ్వర కాలనీ అసోసియేషన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. మంచినీటి గుర్తుతో నిత్యం ఇబ్బందులు పడే మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి రక్షిత మంచినీళ్లు అందించిన ఘనత తమ పాలకవర్గానికి దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణ, బిజిలి రాజు, చంద్రకళ గోపాల్, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.






# ఆట లో గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు నిరాశ చెందకుండా మరింత కష్టపడాలి - ప్రభువ్వ విప్ అడ్లూరి

**ధర్మారం ఎతెలుగు వెలుగు జనవరి 05**

ధర్మారం మండలంలోని ఖమ్మర్ ఖన్ పేట గ్రామంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఖమ్మర్ ఖన్ పేట ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నీకి సంబంధించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు

ఈ సందర్భంగా టోర్నీలో విజయం సాధించిన అన్నారం జట్టుకు 30 వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అదే విధంగా రన్నరప్ గా నిలిచిన ఖమ్మరా?న్ పేట జట్టుకు 15 వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు

ఈ సందర్భంగా టోర్నీలో విజయం సాధించిన జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని,ఆట అన్నక గెలుపు ఓటములు సహజమని,ఓడిన వారు నిరాశ చెందకుండా మరింత కష్టపడాలనీ,ఇంత పెద్ద ఎత్తున టోర్నీని నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందిస్తున్నామని,కుల మతాలతో సంబంధం లేకుండా అందరూ కలిసి ఉండే ఆర్గనైజేషన్ ఉంది అంటే అది కేవలం క్రీడలు,క్రీడ మైదానమే అని,క్రీడాకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# శంషాబాద్ రెడ్డి సంఘం ఉపాధ్యక్షుడిగా మాదిరెడ్డి శివారెడ్డి.

**శంషాబాద్. జనవరి 5.**

**తెలుగు వెలుగు**

శంషాబాద్ మండల రెడ్డి సేవ సమితి ఉపాధ్యక్షుడిగా రాళ్లగూడ కు చెందిన మాదిరెడ్డి శివారెడ్డి నియమితులయ్యారు . రెడ్డి సేవా సమితి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఉపాధ్యక్ష పదవి లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి ద్వారా సంఘం అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సేవా సమితి ద్వారా చేసుకున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తానని అన్నారు . సభ్యులందరి సహకారంతో రెడ్డి సేవా కార్యక్రమాలను విస్తరించడానికి కృషి చేస్తానని శివారెడ్డి స్పష్టం చేశారు.



# ప్రజా పాలన కాదు, దగా పాలన.

**కృష్ణ తెలుగు వెలుగు**

గత సంవత్సర కాలంగా అధికారంలో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి సర్కారు సావు కబురు సల్లగా చెప్పినట్లు, మా ఆర్థిక పరిస్థితి ఏమి బాగాలేదు అర్థం చేసుకోండని చెప్పి ప్రెస్ మీట్ చెప్పడం వీడ్డురమన్నారు.

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష్యంలో ఉన్న రేవంత్ రెడ్డి రైతు బంద్ మూడు సీజన్లకు ఇవ్వాలని అడిగి, మేము అధికారంలోకి వస్తే ఎకరాకు 7,500/- ఇస్తామని, సంవత్సరానికి 15,000/- రూపాయలు ఇస్తామని కనబడ్డ ప్రతి గుడి మీద ప్రమాణం చేసి, సంవత్సరకాలంగా రెండు సీజన్ల డబ్బులు ఎగురగొట్టి, ఇప్పుడు ఖజానాలో డబ్బులు లేవని 15,000/- రూపాయలు ఇవ్వలేము, 12,000/- రూపాయలు ఇస్తామని మాట మార్చిన రేవంత్ రెడ్డి దగా పాలనను చేస్తుందన్నారు.రెండు లక్షల రుణ మాఫీ చేయలేదు , ?కౌలు రైతులకు 12,000/- ఏమైంది , మహిళలకు 2,500/- ఇవ్వలేదు,ఆటో యజమానులకు 1,000/- ఊసేలేదు ,డిగ్రీ పూర్తయిన విద్యార్థినులకు స్కూటీలేమైనవి ,తులం బంగారమేది ,వృధాప్యపింఛన్లు 4,000/- ఏమైనవి ,డబుల్ బెడ్ రూముల విషయమేమైంది 24 గంటల కరెంట్ ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోతుందో తెలువదు

ఆర్థిక వ్యవస్థ పైన అవగాహన లేకుండా ఇష్టారాజ్యంగా హామీలు, గ్యారంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కారుకు గుణపాఠం చెప్పే రోజు ఎంతోదూరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వన్ని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్,మజ్జిగ సురేష్, జెగ్గిలి ఉసెనప్ప,జి శ్రీనివాస, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, డీకే కిష్టప్ప, నారాయణ బట్, ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, శంకరయ్య శెట్టిబి శంకరప్ప,తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధికి కృషి చేయాలి.

## - పార్టీ కోసంకష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం కల్పిస్తాం.

## - ఎమ్మెల్యే బొజ్జు పటేల్.



**జన్నారం 5 జనవరి (తెలుగు వెలుగు )**

నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం జన్నారం మండల కేంద్రంలో గలవ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూరేలా పాలకవర్గాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతన్నలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త జనం మెచ్చే నాయకుడిగా ఎదగాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అమ్ముడుపోయే తత్వం తనది కాదని, ప్రజాసేవే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరికీ సమన్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ,వైస్ చైర్మన్ పసివుల్లా లతోపాటు డైరెక్టర్లను పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మాదిగల కవాతును విజయవంతం చేయండి

## - రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ మాదిగ

**చిగురుమామిడి తెలుగు వెలుగు :**

ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న నిర్వహించనున్న కళానాయకుల కవాతును విజయవంతం చేయాలని రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ కోసం పోరాటం కొనసాగుతోందని పేర్కొన్నారు.వర్గీకరణ వల్ల ఎస్సీలలోని అన్ని కులాలకు సమ న్యాయం జరుగుతుందని, అది ఎస్సీ సమాజాభివృద్ధికి కీలకమని అన్నారు. కొందరు వర్గీకరణను వ్యతిరేకిస్తూ అడ్డుకోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీరామ్,ఆందాసి నారయణ,బోయిని సమ్మన్న, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పాత మిల్ మేకర్ కంపెనీ లో దొంగతనానికి పాల్పడ్డ గుర్తుతెలియని దొంగలు

**రామాయంపేట తెలుగు వెలుగు**

పురపాలక సంఘం రామాయంపేట శివారులో గల పాత మిల్ మేకర్ కంపెనీలో గుర్తుతెలియని దొంగలు దొంగతనానికి పాల్పడ్డారని అటువైపు వెళుతున్న గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వాహనాన్ని తీసుకుని పాత మిల్ మేకర్ కంపెనీలోకి వెళ్తుండగా అది చూసిన గ్రామస్తులు రామాయంపేట పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసి వారు పట్టు కోవడానికి ప్రయత్నం చేయడంతో త్రుటిలో తప్పించుకొని అక్కడే వాహనాన్ని వదిలి పెట్టిపారిపోయారని వారు తెలిపారు అనంతరం అక్కడికి చేరుకున్న రామాయంపేట పట్టణ పోలీసులు ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టి త్వరలోనే దొంగతనానికి పాల్పడ్డ నిందితులను పట్టుకుంటామని వారు అన్నారు.





# హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డికి ఘన సన్మానం

**చిగురుమామిడి తెలుగు వెలుగు :**

చిగురుమామిడి మండల కేంద్రంలో కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, మహమ్మద్ కుతుబుద్దిన్, బొడిగ పరిశరాములకు ఘన సన్మానం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తిరుపతి రెడ్డి గారితో పాటు డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నికైన వారికి శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లు మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాకారులు చందబోయిన పరశురాములు, నిలుగొండ కిషన్, కుతాడి కొమురయ్య, మల్లం బాలయ్య, పోటు మల్లారెడ్డి, తేలు వెంకన్న, అనవోజు బాలకృష్ణమచారి, గందె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ ప్రకృతి శక్తి స్వరూపిణి

## - బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ...

**కోరుట్ల తెలుగు వెలుగు**




స్త్రీ ప్రకృతిని నడిపించే పంచ శక్తులకు మూలమని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో 'అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం'లో భాగంగా శనివారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. పంచభూతాలు ఏ విధంగా సృష్టిని నడిపిస్తున్నాయో, ఆ పంచ శక్తులను ఇచ్చేటువంటి మాతృశక్తి స్త్రీ మూర్తిలోనే దాగుందన్నారు. భగవంతుడు మూల ప్రకృతిని 5 శక్తులుగా విభజించి పంచ మాతృకలుగా సృష్టించాడన్నారు. ప్రపంచంలో స్త్రీని శక్తి స్వరూపినిగా గౌరవించి, ఆరాధించే సంస్కృతి కేవలం మన భారతదేశంలోనే ఉందన్నారు. 'యత్ర నార్యాంతు పూజ్యంతే, తత్ర రమంతి దేవతాః' అనే ఆర్యోక్తి ఆధారంగా సనాతన భారత ధర్మం ప్రతి కాలంలో స్త్రీని గౌరవించిదన్నారు. మానవ జీవన వికాసానికి స్త్రీమూర్తే ఆధారమని, కుటుంబం సక్రమంగా నడవాలంటే స్త్రీ మూర్తి మార్గమని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దొంతుల సుందరవరదరాజన్, వద్నాల రామారావు, భానుమూర్తి, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు జస్టిస్ ను కలిసిన దొగ్గలి శ్రీధర్

**కరీంనగర్ తెలుగు వెలుగు ..**

కరీంనగర్ పట్టణానికి విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఇవి. వేణుగోపాల్ ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్, అద్దెంకి మహేందర్ గార్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు స్వీట్ తినిపించి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు...



# కరాటే పోటీలో బంగారు పతకం సాధించిన విద్యార్థి హారిక



**రామాయంపేట తెలుగు వెలుగు**

మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలో రామయంపేట కస్తూరిబా పాఠశాలకు చెందిన హారిక బంగారు పథకం సాధించింది.ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల కోచ్ హరి మాట్లాడుతూ పురపాలక సంఘం రామాయంపేటకు చెందిన హారిక తండ్రి కె దినేష్ 17 సంవత్సరాలు ఎనిమిదవ తరగతి చదువుతున్న హారిక జాతీయ స్థాయి కరాటే పోటీలో బంగారు పతకం సాధించినట్లు ఈ మెతో పాటు రామాయంపేటకు చెందిన మరో ఏడుగురు మెడల్స్ అందుకున్నారని పాఠశాల కోచ్ హరి తెలిపారు.

# కార్తీక్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**రాజేంద్రనగర్, జనవరి 5 తెలుగు వెలుగు :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ కు చెందిన అప్పారెడ్డి ముఖేష్ ఆధ్వర్యంలో నాయకులు లక్ష్మణ్, జగన్, శ్రీనివాస్, గణేష్, కిరణ్, విక్రమ్ లు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని ఆదివారం హైదరాబాద్ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... కొత్త సంవత్సరంలో నియోజకవర్గం ప్రజలు అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో తులతుగాలని ఆకాంక్షించారు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు మరింత ఆదాయం పొంది సంతోషంగా ఉండాలని కోరారు. నూతన ఏడాదిలో ప్రజలు చేపట్టే ప్రతి పనికీ దేవుడు తోడుగా ఉండాలని, ఆయా పనుల్లో వారు విజయం సాధించాలని ఆకాంక్షించారు.



# చేనేత కార్మికులకు త్రిప్ట పథకం కొనసాగించాలి

**తెలుగు వెలుగు మోత్కూరు మండలం జనవరి 05**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం చేనేత కార్మికులకు త్రిప్ట పథకాన్ని వెంటనే ప్రారంభించాలని తెలంగాణ పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులందరికీ చేనేత బీమా వర్తింప చేయాలన్నారు. చేనేత రుణాలు మాఫీ చేస్తానని ఇప్పటివరకు మాఫీ చేయలేదన్నారు. ఇదివరకు ఉన్నటువంటి ఆరోగ్య బీమా ను యధావిధిగా కొనసాగించాలని చేనేత కార్మికులకు నూలుపై 40 శాతం సబ్సిడీని నేరుగా చేనేత కార్మికులకు అందజేయాలని చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తాటి లక్ష్మణ్, గుర్రం అంబదాస్, జల్ది సోమయ్య,పోచం నరసింహ,కందుల వెంకన్న, మహేశ్వరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పాలి

**విలువల విద్యాబోధనలో తెలుగు హిందీ ఉపాధ్యాయుల కృషీ గొప్పది ప్రముఖ సంఘ సేవకులు నక్క శ్రీనివాస్ యాదవ్ పిలుపు..**

**బోధన అనుభవంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీఎస్ పాత్ర గొప్పది ఆర్ యు.పీ.పీ టి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శానంమోని నరసింహులు**

చదువు తోపాటు వినయం మంచి తనం విలువలు లాంటి సంస్కారాన్ని నేర్పుతున్న బాషోపాధ్యయుల సేవలు మహోన్నతమైనవని . ప్రముఖ సంఘ సేవకులు సామాజికవేత్త నక్క శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు ఆదివారం ఉదయం వనస్థలిపురంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీఎస్ (ఆర్ యు.పీ. పీ )రంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ను లాంచనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె గోపాల్ జి అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శానామోని నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటస్వామి రాష్ట్ర బాధ్యులు పరమేష్ జానకి రాములు గోపాల్ జిల్లా బాధ్యులు లక్ష్మయ్య బాలస్వామి జగన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కోఆర్డినేటర్ చైతన్య రెడ్డి ప్రముఖ డిజైనర్ యాద గిరి తదితరులు పాల్గొనగా అనంతరం నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పద్యాలు శ్లోకాలు చిన్న చిన్న కథలు విద్యార్థులలో దారనా శక్తిని పెంపొందిస్తాయని . పెద్దలపట్ల గౌరవభావం చిన్నలపట్ల ఏ విధంగా మెలగాలని విద్యార్థులకు ఉద్బోధించాలని ఆయన అన్నారు చిన్ననాటి నుంచి విద్యార్థులలో కవిత్వం చిత్ర లేఖనం లాంటి ప్రక్రియలు జీవన విధానానికి బాటలు వేస్తాయని ఆయన వివరించారు అనంతరం రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామాని నరసింహులు మాట్లాడుతూ పాఠశాలలో ఒక గుణాత్మకమైన మార్పు కోసం కృషి చేస్తున్నది తెలుగు హిందీ పండితులేనని శతక పద్యాలు గేయాలు దోహాలు మానవీయ విలువలను పెంపొందిస్తాయని. జీవితాంతం మనసులో అవి నాటకపోతాయని నరసింహులు వివరించారు అనంతరం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె .గోపాల్ జి మాట్లాడుతూ విద్యా విషయంలో రంగారెడ్డి జిల్లా ముందుండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని చిన్ననాటి నుంచే విద్యార్థులకు కథా కథన పద్ధతి అనుసరించి గొప్ప బోధన జరుగుతుందని దీని ఫలితాలు ఒక ఐదు ఆరు సంవత్సరాల తర్వాత వైగ్గతమవుతాయని మెడికల్ అలాంటి ఉపాధ్యాయులతో రంగారెడ్డి జిల్లా విద్యా వికాసం తో పరిడవిల్లుతుంది అని ఆయన వివరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటస్వామి మాట్లాడుతూ భాషా పండితుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సంస్థ రాష్ట్రీయ ఉపాద్యాయ పండిత పరిషత్ టీఎస్ దేనని భాషలు బోధిస్తున్న ఉపాధ్యాయుల పక్షపాతిగా తమ సంస్థ వారి పక్షాన నిలబడి పాఠం చేస్తుందని ఆయన పేర్కొన్నారు భాష ఉపాధ్యాయుల సమస్యలు వాటి పరిష్కారాల కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన అవకాశాలు లాంటి విషయాలను ప్రముఖ హింది పండితులు గోపాల్ పిలుపుగా కార్యక్రమంలో పండిత పరిషత్ సీనియర్ నేత పరమేష్ జానకి రాములు బాలస్వామి లక్ష్మయ్య జగన్ తధాలు ప్రసంగించారు. పండిత పరిషత్ నేతలు నర్సింహులు భవాని జగదీశ్వర్ రెడ్డి లు నక్క శ్రీనివాస్ యాదవ్ దాతృత్వము కృషిపై రచించిన పద్య రత్నాలను సంఘ సేవకులు నక్క శ్రీనివాస్ యాదవ్ కు అందించారు. ఈ సందర్భంగా పండిత పరిషత్ నేతలను అక్క శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు







## కాసీంపూర్ తండాలో సర్పంచ్ ఎన్నిక పై గ్రామస్తుల ఏకాగ్రీవ తీర్మానం

**రామాయంపేట తెలుగు వెలుగు**

నిజాంపేట మండలం కాసింపూర్ తాండలో ఆదివారం రోజున గ్రామ సర్పంచ్ ఎన్నికపై గ్రామ పెద్దల సమక్షంలో గ్రామానికి చెందిన లౌడ్యా రామ చందర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నిక తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వచ్చే స్థానిక సర్పంచ్ఎన్నికలలో పోటీ చేసేందుకు లౌడ్యా రామచందర్ నాయక్ ముందుకు వచ్చి సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అందిస్తామని తెలపడంతో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామంలోని నాలుగు వార్డు సభ్యులందరూ కలిసిసర్పంచ్ కొరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులుకిషన్, మోతిరామ్,లచ్చిరాం,విట్టల్ సేవ,దేవరాజ్,రాజు,మంగ్య,రవి,సుమన్,రాజేందర్,బొజ్జ, బాబు,తదితరులు పాల్గొన్నారు.




## నాయినేనిపల్లి మైసమ్మ దేవత ను దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**నాగర్ కర్నూల్ తెలుగు వెలుగు . జనవరి 05**

పెద్దకొత్తపల్లి మండలం నాయినేనిపల్లి మైసమ్మ దేవతను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దర్శించుకున్నారు.ప్రతి ఆదివారం మైసమ్మదేవత కు భక్తులు ప్రత్యేక పూజలు అందుకుంటుంది.అందులో భాగంగానే ఎమ్మెల్యే మెఘా రెడ్డి మైసమ్మ దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేను ఆలయ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ పూజా కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి సలీం, ఎస్సై సతీష్ తదితరులు ఉన్నారు.



## ప్రధానమంత్రి జన్వాషాధి కేంద్రాన్ని సందర్శించినఎంపీ గేడం నగేష్.

**జన్నారం ఐదు జనవరి( తెలుగు వెలుగు )**

భారతప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల ఆరోగ్యం కోసం అతి తక్కువ ధరలో నాణ్యమైన మందులు అందుబాటులోకి తీసుకొచ్చారని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని అదిలాబాద్ ఎంపీ గెడెం నాగేష్ కోరారు. ఆదివారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జన్వాసాధికేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అధిక ధరలు వెచ్చించి వ్యాధులకు మందులు కొన్నలేని పరిస్థితిలో ఉంటారని గ్రహించిన ప్రధాని నరేంద్ర మోడీ ముందు చూపుతో జన్వా షాధి దుకాణాలను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్, యజమాని ఫార్మసిస్ట్ కడ అనిల్,బిజెపి సీనియర్ నాయకులు గోలి చందు, ఎ%శీ%బడి సత్యం, వంగపల్లి సురేష్, ప్రేమ్ సాగర్, నల్లపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న : పృథ్వీరాజ్

**పటాన్చెరు/ జనవరి 5/ తెలుగు వెలుగు :**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు పట్టణంలోని శ్రీ బండల మల్లన్న స్వామి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎండీఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. జాతర మహోత్సవం భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పృథ్వీరాజ్ స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు.

అలాగే, మెడికవర్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని, భక్తులకు ఉన్న ఆరోగ్య సంబంధిత సేవలను పొందే అవకాశం గురించి అవగాహన కల్పించారు. భక్తులు ఏవైనా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటే, ఈ వైద్య శిబిరం ద్వారా చికిత్స పొందాలని పృథ్వీరాజ్ గారు సూచించారు. జాతర మహోత్సవం, భక్తుల భక్తి ప్రపత్తులు, ఆరోగ్య సేవలు అన్నీ కలగలిసి మల్లన్న జాతరను మరింత ప్రత్యేకంగా మార్చాయి అని అన్నారు.



## నిజాంపేటలో వంజరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**రామాయంపేట తెలుగు వెలుగు**

నిజాంపేట మండల కేంద్రంలోని వంజరి సంఘం లో ఆదివారం రాష్ట్ర వంజరి సంఘం ఉపాధ్యక్షులు వై. వెంకటేశం,వంజరి కులస్తుల ఆధ్వర్యంలో వంజరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంజరి కుల బాంధవులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వంజరి కులంలో 90% పైబడి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు పదివేల రూపాయలను అందిస్తూ వారి పై చదువుల కొరకు అండగా నిలుస్తున్నామన్నారు. మునుమందు వంజరి సంఘ కులస్తులకు అండగా ఉంటూ కుల సంఘ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వంజరి సంఘం అధ్యక్షులు సదాశివలింగం,ఉపాధ్యక్షులు కొండేరు ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి మావురం లక్ష్మణ్,కార్యదర్శి మావురం అంజయ్య,కోశాధికారి ఆముదరాజు, చంద్రశేఖర్, సిద్ధరాములు, కృష్ణకాంత్, వెంకటయ్య,నరేష్,సాయి,సరవ్వ, రాజు,బాల్ రాజు,తదితరులు పాల్గొన్నారు.




## కంటి శస్త్ర చికిత్సల శిబిరం విజయవంతం...

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**జగిత్యాల టౌన్ జనవరి 05 (తెలుగు వెలుగు )**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు చెందిన పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ ల ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 15 మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కంటి చూపును కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్,మాజీ సర్పంచ్ రమణ రావు,ఆసుపత్రి సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి!

**సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జనవరి-05 తెలుగు వెలుగు**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పెద్దపల్లి జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు అన్నారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నెహ్రూ యువ కేంద్రం, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నూట యాభై మంది క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్,కబడ్డీ, అథ్లెటిక్స్, షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడవకుండా సన్మార్గం లో నడవడానికి క్రీడలు దోహదపడతాయని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యనికి దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని అన్నారు. వాలీబాల్ విజేతగా సుల్తానాబాద్ జట్టు, ద్వితీయ బహుమతిగా సుల్తాన్పూర్ జట్టు గెలుచుకున్నారు.కబడ్డీ పోటీలలో పోత్కపల్లి జట్టు ప్రథమ బహుమతి గెలుచుకోగా సుల్తానాబాద్ జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్,షాట్ పుట్ విజేతగా నిలిచిన జట్లకు నాలుగు వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ కిట్, మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ డి ఆంజనేయులు,స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి,సీనియర్ క్రీడాకారుడు జిలాని,సత్యం సతీష్,నెహ్రూ యువ కేంద్రం సభ్యులు మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..







## ఏంటీ విలన్‌గా కూడా
# కనిపించబోతున్నాడా..?
## సూర్య 45పై క్రేజీ అప్‌డేట్

బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య . ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి సూర్య 45. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య నటించిన కంగువ అభిమానులను నిరాశ పరిచిన విషయం తెలిసిందే. అయితే నిరాశలో ఉన్న తన ఫాలోవర్లు, ఫ్యాన్స్‌కు కావాల్సిన వినోదాన్ని అందించేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు.ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి సూర్య 45 . ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో ఆర్జే బాలాజీ కూడా కనిపించబోతున్నాడట.తాజా వార్తల ప్రకారం ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ సూర్య 45లో నెగెటివ్ రోల్‌లో కనిపించనున్నాడట. అయితే మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే సూర్య నుంచి ఎలాంటి పర్‌ఫార్మెన్స్ రాబడతాడని అభిమానులు మాత్రం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నాడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి.ఆర్జే బాలాజీ టీం నుంచి కొన్ని రోజుల క్రితం కోయంబత్తూరు అగ్రికల్చర్ కాలేజీలో షూటింగ్ సెట్ వర్క్ పనులకు సంబంధించిన విజువల్స్, స్టిల్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రంలో చెన్నై సుందరి త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక స్క్రిప్ట్‌లోని కోర్ పాయింట్‌పై ప్రభావం పడకుండా సూర్య సార్ కోసం సూర్య 45లో చాలా మార్పులు చేశామని.. సినిమా టైటిల్ కూడా ఫైనల్ చేశామని సూర్య 45 ఇప్పటికే క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే.

# హాట్ లుక్‌లో పొలిమేర నటి
# కామాక్షి భాస్కర్ల..
## ట్రెండింగ్‌లో స్టిల్స్





పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల . ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది.'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది.పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.

## డాకు మహారాజ్ సినిమాకు
# టికెట్ల ధరల పెంపు..
## బెనిఫిట్ షోలకు అనుమతి



నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ సినిమాకు ఏపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. టికెట్ ధరల పెంపుతో పాటు బెనిఫిట్ షోలకు అనుమతినిచ్చింది. ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఉదయం నాలుగు గంటల నుంచి బెనిఫిట్ షోలకు అనుమతినిస్తూ.. ప్రీమియర్ షో టికెట్ ధరలను రూ.500(జీఎస్‌టీతో కలిపి)గా ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.అలాగే విడుదలైన మొదటిరోజు నుంచి జనవరి 25 వరకు రోజుకు ఐదు షోలకు అనుమతి ఇచ్చింది. ఈ షోలకు మల్టీప్లెక్సుల్లో టికెట్‌పై రూ.135, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.110 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే సంక్రాంతి బరిలో ఉన్న గేమ్ ఛేంజర్ సినిమాతో పాటు సంక్రాంతికి వస్తున్నాం సినిమాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టికెట్ల రేట్ల పెంపునకు అనుమతినివ్వగా తాజాగా ఈ లిస్ట్‌లో డాకు మహారాజ్ కూడా చేరింది.డాకు మహారాజ్ సినిమా విషయానికి వస్తే.. 2023లో వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## అక్షయ్ కుమార్
## 'స్కై ఫోర్స్' ట్రైలర్ రిలీజ్




గతేడాది 'బడే మియా ఛోటే మియా', 'సర్ఫిరా', 'ఖేల్ ఖేల్ మే' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ మరో క్రేజీ యాక్షన్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'స్కై ఫోర్స్'.ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా రూపొందుతున్నట్లు తెలుస్తుంది. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

# షాహిద్ కపూర్ 'దేవా' టీజర్ రిలీజ్




బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవా బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రూపొందుతుండగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.పూజ హెగ్డే, పావేల్ గులాటి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. షాహిద్ రూత్‌లెస్ పోలీస్‌గా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ టీజర్‌ను మీరు చూసేయండి.

## జనతాగ్యారేజ్ నటుడి
# బాక్సాఫీస్ ఊచకోత..
## ఉన్నిముకుందన్ మార్కో అరుదైన ఫీట్



మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ఇటీవలే మార్కో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి సృష్టిస్తోంది. జనతాగ్యారేజ్, ఖిలాడీ, యశోద సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ . ఈ టాలెంటెడ్ యాక్టర్ ఇటీవలే మార్కో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి సృష్టిస్తోంది. తొలి ఏ రేటెడ్ మలయాళం మూవీగా ప్రేక్షకుల ముందుకొచ్చిన మార్కో రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయింది.యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదలై మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇషాన్ శౌలత్, అభిమన్యు ఎస్ థిలకన్, యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్, సిద్దిఖీ కీలక పాత్రల్లో నటించారు. రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. షరీఫ్ అహ్మద్ తెరకెక్కించారు. మరి ఈ చిత్రం రాబోయే రోజుల్లో ఎలాంటి ట్రెండ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

## త్రివిక్రమ్ శ్రీనివాస్ వల్ల
## నా ఆనందం కోల్పోయాను..
### నటి పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్



ఇండస్ట్రీ సమస్యలతోపాటు సామాజిక అంశాలపై ఎప్పటికపుడు తనదైన శైలిలో స్పందిస్తుంటుంది నటి పూనమ్ కౌర్ . ఏదో ఒక ట్వీట్‌తో వార్తల్లో నిలుస్తుండే ఈ భామ తాజాగా ఎక్స్‌లో చేసిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది. త్రివిక్రమ్‌పై చాలా కాలం క్రితమే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అతని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా. త్రివిక్రమ్ వల్ల నా జీవితంలో ఆనందం కోల్పోయాను. ఇప్పటివరకు త్రివిక్రమ్‌ను ఎవరూ ప్రశ్నించలేదు. త్రివిక్రమ్‌కు పెద్దల సపోర్ట్ ఉందని ట్వీ చేసింది పూనమ్ కౌర్ .అయితే దీనిపై మా అసోసియేషన్ స్పందించింది. మా అసోసియేషన్ కోశాధికారి శివబాలాజీ మాట్లాడుతూ.. మాకు పూనమ్‌కౌర్ నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నాడు. ట్వీట్ చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. మా అసోసియేషన్, కోర్టును ఆశ్రయిస్తే పూనంకౌర్‌కు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశాడు శివబాలాజీ. మరి ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690